WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా
మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో
పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/
జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది.
అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు..
ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091



Facebook.varadhi telangana

విశ్వ
# వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 65
ఆదివారం
10.11. 2024


# ఆపార్ కార్డు... అపార కష్టాలు..!

- ఇబ్బందుల్లో విద్యార్థులు
- ఆధార్‌పైన ఆధారపడడం
- జిరాక్స్ సెంటర్ల వైపు పరుగు




**వారధి న్యూస్, మెదక్ బ్యూరో**

కేంద్రం తెచ్చిన ఆపార్ కార్డు నమోదు లో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆపార్ కార్డు నమోదు కోసం ఆధార్ కార్డు ను ఉపయోగిస్తున్నారు. అయితే నమోదు విషయంలో ఆధార్ కార్డు లో వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ యుడైస్ లో వివరాలతో పోలిస్తే తప్పుగా ఉండటంతో సమస్యలు వస్తున్నాయి. దీంతో ఆధార్ కార్డులో మార్పులు చేసుకోవాల్సి వస్తుంది. అయితే ఆధార్ కార్డులో పుట్టిన రోజు, తండ్రి పేరు వంటి వివరాలు మార్చాల్సి వస్తే బర్త్ సర్టిఫికెట్ కావలసి వస్తోంది. దీంతో బర్త్ సర్టిఫికెట్ లేదా గ్రామీణ విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రెవెన్యూ ఆఫీస్ చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఇదే అదునుగా నోటరీల కోసం డబ్బులు వసూల్ చేస్తున్నారు. ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ సెంటర్లలో విపరీతమైన రద్దీ. విద్యార్థుల నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. దేశ పౌరులకు గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డు ఉన్నట్లే. ఒక దేశం ఒక స్టూడెంట్ కార్డు పేరుతో కేంద్రం విద్యార్థులకు ఆఫర్ కార్డు తీసుకొచ్చింది.

మిగతా 2 లో



# వాడిని లోపలేద్దాం.. వీడిని లోపలేద్దామంటే కుదరదు



- పాలన అంటే ఆషామాషీ కాదు..
- 11 నెలల పాలనలో ప్రజలకు అర్థమైంది
- వారు ఏం కోల్పోయారో తెలిసొచ్చింది
- మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం
- వచ్చే ఎన్నికల్లో వందశాతం గెలుపు మనదే
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- ఫామ్‌హౌస్‌లో పాలకుర్తి నేతలతో మాటమంతి

**గజ్వేల్, నవంబర్ 9 :** ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు.

మిగతా 2 లో



# తెలంగాణపై దుష్ప్రచారం ఆపండి మోదీజీ!

## ప్రధాని చెబుతున్నవన్నీ అబద్ధాలే

- నిజాలు చెప్పేందుకు మహారాష్ట్రకు వచ్చా
- గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- గత ప్రభుత్వాలు రైతులు, నిరుద్యోగులను మోసం చేశాయి
- ముంబైలో సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్

**ముంబై, నవంబర్ 9 :** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరు-స్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్దాలు

మిగతా 2 లో

# పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్



# మంత్రి శ్రీధర్‌బాబు ఇంట్లో చోరీ

అపహరణకు గురైన సెల్‌ఫోన్



02



# 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

02

- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
- ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
- మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

# సర్వేకు వెళ్తే.. కుక్కలు వదిలారు!

సమగ్ర సర్వే సిబ్బందికి చెడు అనుభవాలు

బంజారాహిల్స్‌లో ఘటన

02

దర్యాప్తు చేస్తామన్న పోలీసు శాఖ



www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్




# 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
- ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
- మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**ముంబై, నవంబర్ 9 :** ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చుకుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వంసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

# సర్వేకు వెళ్తే.. కుక్కలు వదిలారు!



**హైదరాబాద్, నవంబర్ 9 :** కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న సిబ్బందిలో కొందరికి చెదు అనుభవాలు ఎదురవుతున్నాయి. కొందరు ఎన్యూమరేటర్లను ఇండ్లలోకి రాకుండా పలువురు దుర్భాషలాడుతున్నారు. ఐడీ కార్డులు లాక్కొని ఫొటోలు తీసుకుంటున్నారని వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించడం లేదంటున్నారు. ఇక హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఓ ఇంట్లో సర్వేకి వెళ్లిన మహిళా ఎన్యూమరేటర్లపై కుక్కలను వదిలారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అపురూప, రమ్యశ్రీ.. అరోరా కాలనీలో కుటుంబ వివరాలు నమోదు చేయడానికి ఓ ఇంట్లోకి వెళ్లారు. అయితే వారిని దుర్భాషలాడిన ఇంటి యజమాని, వారిపైకి కుక్కలను వదిలాడు. దీంతో భయాందోళనకు గురైనవారు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై విచారణ జరిపి సదరు యజమానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# తెలంగాణపై దుష్ప్రచారం ఆపండి మోదీజీ!

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# వాడిని లోపలేద్దాం.. వీడిని లోపలేద్దామంటే కుదరదు

మొదటి పేజీ తరువాయి

ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలకంటే 90శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తుచేశారు. అడగని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు.

## దాదాపు 5 నెలల తరువాత..

నిజానికి తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారు. ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాకపోవడంతో తీవ్ర నైరాశ్యానికి గురయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్.. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చి మాట్లాడింది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ.. పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ.. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

# పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

**అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు**

**కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్**



**బెంగళూరు, నవంబర్ 9 :** పితృస్వామ్యం ఉందని నిందించొద్దని, అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారని మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు. మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు' అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. 'ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది' అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్ఎస్ఎమ్ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్‌లుగా అవతరించాయని అన్నారు.

# ఇక్కడ మీకేం పని?

## తెలంగాణ అధికారులను నిలదీసిన ఏపీ అధికారులు

**నల్లగొండ, నవంబర్ 9:** నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద రీడింగ్ విషయంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదం చెలరేగింది. శనివారం ఉదయం సాగర్ కుడి కాలువ వాటర్ లెవల్స్ తీసుకోవడానికి తెలంగాణ అధికారులు వెళ్లారు. దీంతో ఆంధ్ర అధికారులు వారిని అడ్డుకుని.. ఇక్కడ మీకేం పని అంటూ నిలదీశారు. నీటి విడుదలకు సంబంధించిన లెక్కలు చేప్పేది లేదని, రీడింగ్ తీయొద్దంటూ అడ్డుకున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలంగాణ ఇరిగేషన్ అధికారులకు, కేఆర్ఎంబీ సమాచార గ్రూపులతో పాటు అధికారులకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ ఇరిగేషన్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులను కేఆర్ఎంబీ అధికారులు సర్దిచెప్పారు. గతేడాది నవంబర్‌లో నాగార్జున సాగర్ డ్యామ్‌పై తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం తలెత్తడంతో ఏపీ, తెలంగాణ పోలీసులు డ్యామ్‌పై పెద్దఎత్తున మోహరించారు. డ్యాప్‌పై కంచెలు వేసి ఇరువైపులా భారీగా బలగాలను దించడంతో యుద్ధవాతావరణం నెలకొన్నది. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ నవంబర్‌లోనే ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం విశేషం.



# మంత్రి శ్రీధర్‌బాబు ఇంట్లో చోరీ

## అపహరణకు గురైన సెల్‌ఫోన్

**హైదరాబాద్, నవంబర్ 9 :** మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిశ్రీధర్ బాబు ఉంటున్నారు. దీపావళి రోజున సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు గుర్తించారు. కాగా ఈ సంఘటనపై వెంటనే శ్రీధర్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ వెతికి పెట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. మంత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి దగ్గరలో ఉండే సీసీ కెమెరాలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ చోరీ విషయం బయటకు రావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మంత్రికే రక్షణ లేకపోతే తమ పరిస్థితి ఏంటని పోలీసులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే నెల రోజుల క్రితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో చోరీ జరగడంతో చర్చనీయాంశంగా మారింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ కలకలం రేపింది. ఇంటి వాచ్‌మన్ తన స్నేహితుడితో కలసి దొంగతనానికి పాల్పడి పారిపోగా.. పశ్చిమ బెంగాల్‌లో వారిని పట్టుకున్నారు.

# 14 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు

**హైదరాబాద్, నవంబర్ 9 :** కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏడాదిగా చేసిన పనులను ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. 'ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం' అని తెలిపారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# రైతులపై రేవంత్‌ది భస్మాసుర హస్తం

**భువనగిరి, నవంబర్ 9 :** 25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొ స్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఠైతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారింద న్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు



ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మండలించారు.



# కుల గణనపై మీ వైఖరేంటి

## మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా

## ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్

**హైదరాబాద్, నవంబర్ 9 :** కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అబిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి' అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు. 'మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# దళితబంధు కోసం ధర్నా



**హైదరాబాద్, నవంబర్ 9 :** నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

### ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం : హరీశ్‌రావు

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురైె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.





## మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు

# కేకుల్లా ప్రాజెక్టులు

### ప్రాజెక్టులో భారీగా అవినీతి

### మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

**హైదరాబాద్, నవంబర్ 9 :** నారాయణపేట..కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు అప్పగించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లిఫ్ట్ ద్వారా రేవంత్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా పంచారు. ఎల్ అండ్ టీ, ఎన్‌సీసీ(నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ) లాంటి కంపెనీలను కాదని ఎక్కువ కోట్ చేసిన మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలా కట్టబెడుతారు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టాల్సింది పోయి మేఘాకే ఈ ప్రాజెక్టును గిఫ్ట్‌గా ఇచ్చారు. కాంగ్రెస్ ఖజానా నింపుకునేందుకు తెలంగాణను ఏటీఎంగా వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ. 4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అయితే మొదట టెక్నికల్ బిడ్స్ తెరిచి నిర్మాణ సంస్థల అర్హతలు, సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు. ఎల్ అండ్ టీ, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనర్హతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ప్రైస్ బిడ్స్ తెరవగా మిగిలిన రెండు సంస్థలు ఒక్కో ప్యాకేజీ దక్కించుకున్నాయి. మొదటి ప్యాకేజీ కింద రూ. 1,134.62 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.9 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-1గా నిలిచింది. 4.85 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-2గా నిలిచింది. రెండో ప్యాకేజీ కింద రూ. 1,126.85 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.95 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-1గా, 4.80 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-2గా నిలిచాయి.

# గ్యారంటీ లేని పాలన రేవంత్‌రెడ్డి

- పాలనను గాలికొదిలేసి వేరే రాష్ట్రాలకు పర్యటనలా..?
- ప్రజాపాలననా.. రాక్షస పాలన...
- సీఎం, మంత్రులను నిలదీసిన హరీశ్‌రావు



**కొల్చారం, నవంబర్ 9:** మొద్దు నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నెలల తరబడి కల్లాల్లో వరి ధాన్యం రాత్రింబవళ్లు రోడ్ల పైన రైతన్న గోసపడుతున్నాడని సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రైతు దీక్ష గర్జన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి విచ్చేసిన హరీష్ రావు మాట్లాడుతూ. ఎన్నికల్లో అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. కుల గణన పేరుతో సర్వేకొచ్చే వారికి రైతు భరోసా ఏమైంది? ఏకకాలంలో రుణమాఫీ ఏమైంది? ఆడ బిడ్డ వివాహానికి లక్ష రూపాయలు తులం బంగారం ఏమైంది? పెన్షన్‌తో పాటు మొదలైన హామీలన్నీ ఆ సర్వేలో చేర్చి రేవంత్ చేరే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టించడానికి మరొక డైవర్షన్తో ముందుకు వస్తున్నారని మూసీ ప్రక్షాళన పేరుతో డబ్బు మూటలను ఢిల్లీకి పంపుతున్నారని ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తారు. విజయోత్సవాలు జరుపుకుంటామని చెప్తున్నారని దేనికి విజయోత్సవాలు 11 నెలల పరిపాలనలో రైతులను రోడ్లపై తెచ్చినందుకా? ధాన్యం కొనకుండా రైతులను గోసపెడుతున్నందుకా? విజయోత్సవాలు జరుపుకుంటారని ఎద్దేవా చేశారు. రైతును గోస పెట్టినవాడు ఎవడు బాగుపడలేదన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ఏనాడు కూడా రైతుబంధు ఆగలేదు అన్నారు నాడు కంటి నిండా నిద్రపోయిన రైతుకు నేడు కన్నీరు పెట్టిస్తున్నారని అన్నారు. మార్పు చేస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి ఏ మార్పు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. యాక్సిడెంట్ తరహాలో వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి ఎప్పుడు ఊడుతుందో అనే భయంతోని రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుంది అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, క్రాంతి కిరణ్, , ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి కంట రెడ్డి తిరుపతిరెడ్డి బట్టి జగపతి మల్లికార్జున్ గౌడ్ వంటేరు ప్రతాపరెడ్డి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్త, యువత అధ్యక్షులు సంతోష్ రావు, డిసిసిబి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆకి రెడ్డి కృష్ణారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సాయిని సిద్ధి రాములు కొమ్ముల యాద గౌడ్ గోకని రాజా గౌడ్ గోమారం చంద్ర గౌడ్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్ చిన్నారపు ప్రభాకర్ స్థానిక మాజీ సర్పంచి ఉమా రాజా గౌడ్, వైస్ చైర్మన్ రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి ఆరె రవీందర్ తుక్కాపూర్ ఆంజనేయులు నింగోల చెన్నయ్య చిన్న రాములు గ్యాస్ కృష్ణ ఆశన్న గారి అంజయ్య ఎండుగుల కృష్ణ పాంద్ర వెంకటేశం మండల పరిధిలో అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు రైతులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి

**లక్నో,నవంబర్ 9 :** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సెమీహైస్పీడ్ వందే భారత్ రైళ్లపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ నుంచి ఉత్తరప్రదేశ్ లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ యువకుడిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. 22546 నంబర్ గల వందే భారత్ రైలు గురువారం లక్నోకు వెళ్తోంది. ఈ క్రమంలో లక్సర్ మొరదాబాద్ రైల్వే సెక్షన్‌లోని ఖరంజా కుతుబ్‌పూర్ గ్రామ సమీపంలోకి రాగానే రైలుపై కొందరు రాళ్లు రువ్వారు. ఈ దాడిలో-6 కోచ్ కిటికీ అద్దానికి పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ ఘటనతో రైల్లోని



ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై లోకో పైలట్ మొరదాబాద్‌లోని కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. ఆర్‌పీఎఫ్‌కు చెందిన బృందం కుతుబ్‌పూర్ గ్రామానికి చేరుకొని ఘటనపై విచారణ చేటప్టింది. ఈ మేరకు 22 ఏళ్ల సల్మాన్ అనే యువకుడిని అరెస్ట్ చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్




## వార్షిక తనిఖీలో భాగంగా పేరూరు పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ

- మావోయిస్టుల కదలికలపై మరింతగా నిఘా పెంచాలని సూచన
- గంజాయి రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని ఆదేశం
- ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించి వారికి కనీస సౌకర్యాలు కల్పించాలి
- జిల్లా ఎస్పీ శబరిష్

**వారధి న్యూస్, ములుగు:** వార్షిక తనిఖీల్లో భాగంగా, జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపిఎస్ పేరూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ రిసెప్షన్ లో ఉన్న రికార్డులను పరిశీలించి, కేసుల నమోదు మరియు వారి స్థితి గతి గురించి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రి, మరియు వారి నైపుణ్యాలను పరిశీలించారు. ఈ తనిఖీలో ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ పేరూరు పోలీస్ స్టేషన్ చుట్టు పక్కల ప్రాంతాలు ఛత్తీస్‌గఢ్‌తో సరిహద్దులను కలిగి ఉన్నందున, మావోయిస్టు కదలికలపై నిఘా పెంచాలని, గంజాయి రవాణాపై మరింత దృష్టి సారించాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఫిర్యాదు దారుల నుంచి ఫిర్యాదు అందగానే విచారణ చేపట్టాలని, ఎఫ్ఐఆర్ నమోదు మరియు కేసుల దర్యాప్తును నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. అనంతరం, ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి, వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం బాధ్యతతో కూడినదని, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చివరగా, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ డీసీఆర్‌బీ రాములు, సీఐ వెంకటాపురం కుమార్, పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపార్ కార్డు... అపార కష్టాలు.!

(మొదటిపేజీ తరువాయి)

జాతీయ విద్యా విధానంలో భాగంగా ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్ ) తీసుకువచ్చింది అయితే విద్యార్థులకు ఆపార్ నమోదులో సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యార్థి పుట్టినప్పటి వివరాలు ఆధార్ కార్డులో ఉన్న వివరాలు తప్పుగా ఉండటమే ఇందుకు కారణం.విద్యార్థి వివరాలను అడ్మిషన్ రిజిస్టర్ తో పాటు యుడైస్ లో పొందుపరిచారు. ఆఫర్ నమోదు సమయంలో ఆధార్ కార్డు వాడటంతో.. ఆధార్ కార్డులో పేరు పుట్టిన తేదీ, తండ్రి పేరు వంటి మిగతా వివరాలు అడ్మిషన్ యు డైస్ లతో పోలిస్తే వేరువేరుగా ఉండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రతి విద్యార్థికి ఆపార్ కార్డు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. కేజీ నుండి పీజీ వరకు చదివే ప్రతి విద్యార్థికి గుర్తింపు సంఖ్యను కేటాయించనుంది. కార్డుపై క్యూఆర్ కోడ్ తో పాటు 12 అంకెల గుర్తింపు సంఖ్య ఉంటుంది. ఆ పార్తో ఎక్కడి నుండైనా ప్రవేశాలు పొందవచ్చు విద్యార్థులకు కొత్త కార్డులు రానున్నాయి.ఆధార్ కార్డు తరహాలోనే విద్యార్థులకు కూడా ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టర్ (అపార్ ) కార్డులు రానున్నాయి. నూతన విద్యా విధానంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఆపార్ కార్డు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికీ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ కార్డు జారీ చేసేందుకు మార్గదర్శకాలు విడుదల చేసింది. స్టూడెంట్స్ నినాదంలో భాగంగా కేంద్ర విద్యా శాఖ ఆపార్ కార్డు ల జారీకి శ్రీకారం చుట్టింది. కేజీ నుంచి పీజీ వరకు చదివే ప్రతి విద్యార్థికి గుర్తింపు సంఖ్యను కేటాయించనుంది. ఒక విద్యార్థికి వచ్చిన గుర్తింపు సంఖ్య మరో విద్యార్థికి రాదు ప్రస్తుతం ఆధార్ కార్డు ఇదే తరహాలో ఉన్నాయి.దేశంలో ఒక వ్యక్తికి ఉన్న ఆధార్ నెంబర్ మరో వ్యక్తికి ఉండదు. సరిగ్గా ఇదే తరహాలో విద్యార్థులకు కూడా గుర్తింపు సంఖ్య ను కేటాయించనున్నారు. సమాచార గోప్యత అనేది లేకుండా ఉంది. ఆధార్. ఆపార్.బ్యాంక్ అకౌంట్. పాన్ కార్డ్ అన్ని లింక్ అయి ఉంటాయి. ఆపార్ వివరాలు సేకరించే ఏజెన్సీ ఎవరికైనా విక్రయిస్తే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆపార్ కార్డులో విద్యార్థి పేరు పుట్టిన తేదీ,లింగం,ఫోటో, క్యూఆర్ కోడ్ 12 అంకెల గుర్తింపు సంఖ్య ఉంటుంది. అయితే క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే విద్యార్థి పేరు పుట్టిన తేదీ, లింగం, ఫోటో,క్యూఆర్ కోడ్, 12 అంకెల గుర్తింపు సంకెతోపాటు ఆ విద్యార్థి మార్కులు, గ్రేడ్లు, ఇతర ఉపకార వేతనాల వివరాలు, అవార్డులు, డిగ్రీలు, వివరాలు క్రీడలు ఇతర అంశాల్లో సాధించిన విజయాలతో పాటు విద్యకు సంబంధించిన వివరాలతో సమగ్ర రికార్డును అందుబాటు లో ఉంది. ఇది విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులకు ఉపయోగపడుతుంది. ఆధార్ సమస్యలు పరిష్కరించేందుకు ఇటీవల అక్టోబర్ 22 నుంచి 25 వరకు ఆధార్ కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కేంద్రాల్లో ఫోన్ నెంబర్ అప్డేట్ చిన్న చిన్న సమస్యలకు మాత్రమే కరెక్షన్ చేస్తున్నారు. తండ్రి పేరు, పుట్టిన తేదీ, వివరాల్లో తప్పులు ఉంటే కరెక్షన్ చేసేందుకు బర్త్ సర్టిఫికెట్లు అడుగుతు న్నారు. బర్త్ సర్టిఫికెట్లు లేని విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బర్త్ సర్టిఫికేట్ ఇప్పటికిప్పుడు పొందేందుకు అవకాశం లేదు.




## టీయూడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ కార్యాలయం ప్రారంభం

**కరీంనగర్, నవంబర్ 9 :** తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజే ఎఫ్) కరీంనగర్ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు మాజిద్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కరీంనగర్‌లో మీడియా ఔన్నత్యా న్ని ప్రోత్సహించడానికి కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏంఏ అసద్ (అధ్యక్షుడు), సిరాజ్ మాసూద్ (ప్రధాన కార్యదర్శి), సయ్యద్ ఇమామ్ (చీఫ్ పెటర్న్), ఎండీ అఫ్జల్‌పాషా (స్టేట్ జాయింట్ సెక్రటరీ), మోహసిన్ మొహియుద్దీన్ (అడ్వైసర్), సాదత్‌అలీ సిద్ధిఖీ(వైస్ ప్రెసిడెంట్), సాదిక్ అలీ అహ్మద్ (వైస్ ప్రెసిడెంట్), ఎండీ అజరు-ద్దీన్(కోశాధికారి) తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంల మహాసభల పోస్టర్ విడుదల



**వారధి న్యూస్, కొల్లాపూర్ :** రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎం లుగా విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటిసి జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో రెండవ ఏఎంఎం ల నియోజకవర్గ నాయకురాలు కే,మంజుల అధ్యక్షతన ఏఎన్ఎం ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ..... ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎలైట్ హోటల్ లో జరిగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం ల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మహాసభలకు సంబంధించి వాల్ పోస్టర్లు 2వ ఏఎన్ఎంల తో కలిసి ఆయన విడుదల చేశారు. రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు గత 17 సంవత్సరాలుగా రెండో ఏఎన్ఎంగా పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత 17 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ ప్రభుత్వము తమను కనికరించలేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికిని తమ జీవితాల్లో మాత్రం ఎటువంటి మార్పు రాలేదన్నారు. 33 రికార్డులతో పాటు అన్ని ఆన్లైన్ పనులు చేయాల్సి వస్తుందని చాలామంది రిటైర్మెంట్ అయ్యారని, మరి కొంతమంది రిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్నారన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో వచ్చిన వారు చివరికి ఆ కాంట్రాక్ట్ ఉద్యోగిగానే పదవి విమరణనో లేక మరణంతోనే జీవితం ముగుస్తుందనీ రెండవ ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా 2వ ఏఎన్ఎంల యూనియన్ నాయకులు మంజుల, యశోద, ఏ శ్వేత, బి. వసుందర, జి. నిర్మల, పుష్ప, పి. సరళ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి విరాళాల సేకరిస్తున్న సిపిఎం

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు అచ్చంపేట పట్టణంలో నవంబర్ 24, 25 తేదీలలో జరుగుతున్న సందర్భంగా రాయిచేడు సింగారం గ్రామంలో సిపిఎం నాయకులు ఇంటింటికి విరాళాలు సేకరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ జిల్లా నాయకులు మల్లేష్ శంకర్ నాయక్, మండల నాయకులు గోపాల్ నాగరాజు చంద్రయ్య వెంకటయ్య జంగయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు. అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న జిల్లా మహాసభల జయప్రదం కోసం విరాళాలు ఇస్తూ గ్రామాల నుంచి ప్రజలు స్వతంత్రంగా వేలాదిమంది ముందుకు రావాలని వారు కోరారు. ఈ మహాసభలలో జిల్లాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు తీసుకొని ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని దేశ నాయక్ అన్నారు.






## సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

- వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న రోగులు
- ఉదయం 11 గంటలైనా తెలుసుకొని వటువడ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** నల్లమల్ల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో అమ్రాబాద్ మండలం వట్వర్లపల్లి గిరిజన గ్రామంలో అప్పటి ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పింది. రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఉదయం 11 గంటలు దాటిన ఆసుపత్రికి వేసిన తాళం తీయకపోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులు ఆరుబయటే వేచి ఉన్నారు. మెరుగైన వైద్యం అందించే సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఇట్టి విషయాన్ని గ్రామస్తులు ఆస్పత్రి సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వారు దురుసుగా మాట్లాడుతూ అగౌరవ పరుస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. సమయపాలన పాటించని సదరు వటవల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిపై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ-స్తులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. నెలల తరబడి ఇదే విధంగా సమయపాలన పాటించకుండా హిస్టారీతిగా వ్యవహరిస్తున్నారని సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పల్లి గ్రామ-స్తులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వేతోనే అర్హులకు సంక్షేమ పథకాలు

### మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య



**వారధి న్యూస్, కొల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేతో అర్హులకు సంక్షేమ పథకాలు అందుతా యని మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య పేర్కొన్నా రు. శనివారం కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని 6,10వ వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస న్, కౌన్సిలర్ షేక్ రహీం పాషా లతో కలిసి సర్వేలో ప్రజల వివరాలు సేకరించారు. ఈ సం దర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ , కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. సర్వేలో ఉన్న అన్ని అంశాలు కుటుంబ యాజమానికి చదివి వినిపించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు అందరు సర్వేలో పాల్గొని వారి వివరాలు తెలియ పరచాలని ఆమె తెలిపారు. సర్వేలో తెలియజేసిన సమాచారము గోప్యము గా ఉంచబడునని కమిషనర్ శ్రీనివాసన్ తెలిపారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లాలో వ్యాల్యూ గోల్డ్ మొబైల్ సేవలు

### సంస్థ సీఈవో భరద్వాజ్ పంప త్వార్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ ఈనెల 12 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని జిల్లా కేంద్రాలలో బంగారాన్ని తాకట్టుపెట్టి విడిపించుకోలేని ఆర్థిక పరిస్థితులలో ఉన్న వారికి సేవలు అందించేందుకు వ్యాల్యూ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 12 నుండి డిసెంబర్ 7 వరకు మొబైల్ వాహన సేవలను కొనసాగిస్తున్నట్లు సంస్థ సీఈవో భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. తాకట్టు పెట్టిన బంగారాన్ని ఇతర బ్యాంకుల నుండి విడిపించి నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయడం జరుగుతుందని మిగతా డబ్బును వెంటనే చెల్లిస్తామని తెలిపారు తమ వాహనంలో బంగారాన్ని కరిగించే పరికరంతో పాటు బంగార నాణ్యతను పరిశీలించే మిషన్ ఉంటుందని వివరించారు. ఎవరైనా బంగారాన్ని పరీక్షించుకునేందుకు ఉచితంగా సేవలను అందించడం జరుగుతుందని తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించేందుకు కొనుగోలు చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలో తమ సంస్థ మాత్రమే మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. 2023 సెప్టెంబర్ లో సంస్థను ప్రారంభించి ప్రస్తుతం




ఐదు శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని ఇప్పటివరకు కరీంనగర్ వరంగల్ నిజామాబాద్ నల్గొండ ఉమ్మడి జిల్లాలలో సేవలు అందించడం జరిగిందని తెలిపారు. 12 నుండి 16 వరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్లో 17 నుండి 20 వరకు వనపర్తి లోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో 21 నుండి 25 వరకు గద్వాల జోగులాంబ జిల్లాలో స్టార్ ఈవెంట్ హాలులో 30 నుండి 7వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో వాహన సేవలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## చెట్టుకు ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో :** జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం మంతటి గ్రామ శివారులో శనివారం ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఊరుకొండ పేట మండలానికి చెందిన జగదీష్ గా గుర్తించినట్లు సమాచారం ఈ మేరకు ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలలు, బట్టలు వేలం పాట

- **80 వేలకు దక్కించుకున్న నర్సప్పగూడ కావలి మల్లేష్ యాదవ్**

**వారధి న్యూస్, షాద్ నగర్:** నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప టెంపుల్‌లో జరిగిన ముఖ్య సమావేశంలో భక్తులతో సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కీర్తిశేషులు శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి కుమారుడు శ్రీశ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి హాజరయ్యారు. సభలో అయ్యప్ప స్వామి బట్టలు, మాలలు విక్రయించేందుకు వేలం పాట నిర్వహించబడింది. ఈ వేలం పాటలో 80,000 రూపాయలకే నర్సప్పగూడ గ్రామానికి చెందిన కావలి మల్లేష్ యాదవ్ స్వామి బట్టలు మరియు మాలలు సొంతం చేసుకున్నారు. కొబ్బరికాయల వేలం పాటలో 12,001 రూపాయలకే కృష్ణయ్య దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ ఏర్పాటు చేశారు. చించేటి కృష్ణయ్య గౌడ్, హరి జీవన్, బి జంగయ్య, బి కృష్ణ, వి. రమేష్, ఎం. రమేష్, జి ప్రవీణ్, కె. మల్లేష్ తదితరులు ఈ కమిటీలో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, బి. సుదర్శన్ గౌడ్, బాల్ రెడ్డి, తుమ్మల నరసింహ, బంటారం జంగయ్య, దేపల్లి అశోక్ గౌడ్, జంగ నరసింహ, కుమారస్వామి గౌడ్, చందు, యాదయ్య, ప్రభాకర్, మల్లేష్, నిరంజన్, రమేష్, నరసింహ తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ శ్రీనివాస కాలనీలో అవెంజర్ బైక్ చోరి




**వారధి న్యూస్, షాద్ నగర్:** షాద్ నగర్ పట్టణంలోని శ్రీనివాస్ కాలనీలోని అవెంజర్ బైక్ చోరీకి గురైంది. బాధితుడు కార్తీక్ తెలిపిన వివరాల ప్రకారం...తన %ూ 06జుఖీ% 7205 నంబర్ గల అవెంజర్ 220 సిసి బైక్‌ను ఇంటి ముందు పార్క్ చేసి ఉంచారు. కానీ 7వ తేదీ ఉదయం లేచి చూసే సరికి బైక్ కనిపించకపోవడంతో, సీసీ కెమెరాలు పరిశీలించారు. ఆ రికార్డింగ్‌లో, తెలియని దుండగులు మూడు గంటల ప్రాంతంలో బైక్‌ను అపహరించినట్లు గుర్తించారు. బాధితుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ బైక్ గురించి సమాచారం తెలిసిన వారు 7306409491 నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కోరారు.

## మున్సిపల్ కార్మికుల బీమా నమోదు



**వారిధీ న్యూస్ :** ఆత్మకూర్., ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం మున్సిపల్ కార్మికులకు పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో సమగ్ర రక్ష ప్లాన్ ఒక్కొక్కరికి 750 రూపాయలు చొప్పున బీమా ను చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ సొంత ఖర్చులతో చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శశిధర్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వారిది న్యూస్ , అమరచింత :** అమరచింత మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ దగ్గర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆత్మకూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులను తలారిలను నమ్మవద్దని మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఏం.చిన్న వెంకటరెడ్డి, రైతులు వెంకటి రెడ్డి , కాంతా రెడ్డి, నాగభూషణం గౌడ్, భాస్కర్, భరత్ ,అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**వారధి న్యూస్ ,ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం నూతన ఓటర్ల నమోదు కార్యక్రమం ను మండల డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 1 2025 నాటికి 18 సంవత్సరాలు దాటిన వారు

కొత్త ఓటర్ల నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలింగ్ బూతుల బిఎల్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపై ఎటువంటి అపోహాలు నమ్మవద్దు

- **6, 7, 8 తేదీలలో 2 లక్షల 20 వేల ఇండ్ల జాబితా నమోదు**
- **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**వారధి న్యూస్ :** మెదక్ బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులకు తావు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం మెదక్ పట్టణంలో వెంకట్రామ నగర్ కాలనీ మరియు హావేలీఘనపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించి కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పరిశీలించి మొదటి రోజు వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో 6, 7, 08, తేదీలలో 02 లక్షల 20 వేల ఇండ్ల జాబితా నమోదు చేయడం జరిగిందని, ఈ రోజు నుండి కుటుంబ సర్వే ప్రారంభించడం జరిగిందని జిల్లావ్యాప్తంగా 1600 మంది ఎన్యుమరేటర్లు 170 మంది సూపర్వైజర్లు ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని, ప్రజలందరికీ సర్వేపై కలెక్టర్ వివరిస్తూ ఎన్యుమరేటర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పట్టాదారు పాస్ పుస్తకం సమగ్ర సమాచారం అందించి సహకరించగలరని చెప్పారు. విద్యా, ఉపాధి, మరియు ఇతర వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలందరూ ఈ సర్వేపై ఎటువంటి అపోహాలు నమ్మవద్దని ఈ సర్వే ప్రక్రియతో ప్రభుత్వ విధానాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందనీ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధికి సర్వే ఎంతగానే ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సర్వే సమాచారం అంతా గోప్యంగా ఉంచడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారులు మున్సిపల్ కమిషనర్ల పరిధిలో భద్రపరిచి డేటా ఎంట్రీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. సర్వే నిర్వహిస్తున్నట్లు గ్రామాల్లో ముందుగా దండోరా వేయించాలని, సూచించారు. సర్వేను ఎంపీడీఓలు మరియు మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ సూచనలు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లకు పుర,

గ్రామ పంచాయతీ సిబ్బంది పూర్తి సహకారం అందిచాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయం ముగిసిన తర్వాత సర్వేలో పాల్గొనాలని అన్నారు. ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా దాదాపు 56 అంశాలతో కూడిన వివరాలను పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంగా సర్వేలో పాల్గొన్న కలెక్టర్

- **ఇంటి యజమాని గన్నోజి లింగమూర్తి నుండి వివరాలు సేకరించి నమోదు చేసిన కలెక్టర్ బాదావత్ సంతోష్**



వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సిబ్బంది కచ్చితమైన సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం తెలకపల్లి మండలంలోని చిన్న ముద్దునూరు, రామ్ రెడ్డి పల్లి గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా పరిశీలించారు. చిన్న ముద్దనూరు గ్రామంలో వేమిరెడ్డి బుచ్చారెడ్డి ఇంటి వద్ద సిబ్బంది నమోదు చేసిన సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించారు. రామ్ రెడ్డి పల్లి గ్రామంలో గన్నోజి లింగమూర్తి ఇంటి వద్ద కుటుంబ సభ్యుల వివరాలను కలెక్టర్ స్వయంగా తెలుసుకొని సర్వే ఫారం ను కలెక్టర్ బాదావత్ సంతోష్ నమోదు చేశారు.

నేటి నుంచి ప్రారంభమైన ఈ సర్వేలో సిబ్బంది ఎటువంటి తప్పుల్లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఇంటిని సర్వే మొదలు పెట్టాలని సూచించారు. సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. కుటుంబ యజమాని అందించిన సమాచారాన్ని సేకరించి వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటి సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. రోజువారి సేకరించిన సర్వే ఫారాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేయించే ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్, తహసిల్దార్ జాకిర్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ వెంకటయ్య, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**



వారధిన్యూస్, కొల్లాపూర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో సిపిఎం రెండవ మహాసభల ప్రారంభ సూచికగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు సిపిఎం సీనియర్ నాయకుడు నరసింహ జెండా ఆవిష్కరించారు. తదనంతరం పార్టీ శ్రేణులు కొల్లాపూర్ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఎం నాయకులు ఎండి సలీం, లలితమ్మ అధ్యక్షతన సిపిఎం రెండవ మహాసభ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఎక్కడికక్కడ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ దేశ సంపదను అదానీ అంబానీలకు కట్టబెడుతూ దేశంలో నిరుద్యోగం పెరగడానికి కారణం అవుతుందని అన్నారు. అంతేకాకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మతం పేరుతో కులాల పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజలను చిన్న భిన్నం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వారు గుర్తు చేశారు. కొల్లాపూర్ ప్రాంతంలో పేద ప్రజల కోసం ఇండ్లు కావాలని భూములు కావాలని, పరిశ్రమలు కావాలని, సాగునీరు ప్రాజెక్టులు కావాలని పెద్ద ఎత్తున పోరాటం చేసిన చరిత్ర ఇక్ సిపిఎం పార్టీకి ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికావస్తున్న ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ మొదలై నెలరోజులు కావస్తున్నా రైతులకు ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర బిజెపి ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో

సిపిఎం మండల కార్యదర్శి బి శివ వర్మ సిపిఎం నాయకులు కిరణ్, బాలపీరు, అశోక్, సురేందర్, బత్తిన రాజు, రామకృష్ణ, బాలు నాయక్, సంజీవ్, సాయి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వే సజావుగా కొనసాగాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వారధి న్యూస్, వనపర్తి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబ వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ లోని ఇందిరా కాలనీ, రామ్ నగర్ కాలనీలలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు వివరాలు సేకరిస్తున్న విధానాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 170 ఈబీలలో సర్వే ప్రారంభించాలని, 14 మంది సూపర్ వైజర్లు ఎన్యూమరేటర్ల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సమాచారం సరిగ్గా నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని అందించడంలో సహకరించాలని అభ్యర్థించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ పూర్ణ చంద్ర, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల జాబితా ప్రదర్శించాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వారధి న్యూస్,వనపర్తి :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 లో భాగంగా, శని మరియు ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల జాబితా తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మర్రికుంతలోని 179, బండారు నగర్ లోని 153, 155, 156, ఇందిరా నగరలోని 117 పోలింగ్ బూత్ లను కలెక్టర్ స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా డబుల్ ఎంట్రీలు ఉంటే వాటిని ఫారం-7 ద్వారా తొలగించాలని, ఇతర మార్పుల కోసం ఫారం-8 ద్వారా సవరణలు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకున్న యువత కొత్త ఓటర్లుగా నమోదు కావడానికి ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. బీఎల్ఓలు ఈ సమయంలో అందుబాటులో ఉంటారని, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా, మరణించిన ఓటర్ల వివరాలను జాబితా నుండి తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి హుండీ వితరణ



**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ నగర్ జిల్లా అడ్డకల్ మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన "అక్కల పద్మ వెంకట్రాములు గౌడ్" ఆర్టీసీ కండక్టర్ గా పనిచేస్తూ సొంత శివ రా వ ా ం జ నే య ్ ఁ దేవాలయానికి ఉండి వితరణ చేశారు. గ్రామంలోని దేవాలయానికి దంపతులు సంపాదనలో ఎంతో కొంత సమాజానికి గ్రామానికి చెయ్యాలనే ఆలోచన వారికి రావడం చాలా గొప్ప విషయం,అలాంటి ఆలోచనలు చేతల్లో చూపి అందరికి ఆదర్శం అయ్యారు, సొంత ఊరు దేవాలయానికి తమ వంతుగా ఈ పుణ్య దంపతులు లాకర్ హుండీ ని 40,000 /-వేల రూపాయాతో తయారు చేపించి దేవాలయంలో కార్తీక శనివారం సందర్భంగా శివుడికి రుద్రాబీషేకం ఆంజనేయస్వామి కి ఆకుల పూజ తర్వాత హుండీకి పూజా కార్యక్రమంలు పురోహితులు సురేష్,తారకేశ్వర్ ప్రత్యేక పూజలు చేసి గుడిలో పెట్టడం జరిగింది,గ్రామ దేవాలయానికి చేసిన సహాయానికి దేవాలయ కమిటీ వారు దంపతులను వేద పండితులు సురేష్,తారకేశ్వర్ల చేత వారిని సన్మానించి ఆశీర్వచనాలు అందజేయడం జరిగింది గ్రామ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పద్మ వెంకట్రాములు గౌడ్ కుటుంబ సభ్యులు,గ్రామ మహిళా మణులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కుటుంబ సర్వేను పరిశీలించిన ఎమ్మార్వో



**వారధి న్యూస్, ఆత్మకూరు :** ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను శనివారం మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ళ గుర్తింపు, నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
FEATURES ముచ్చట

# 'వాషింగ్ మెషిన్' ఉపయోగిస్తున్నప్పుడు ఈ తప్పులు చేయకండి!



వాషింగ్ మెషీన్ వచ్చిన తర్వాత బట్టలు ఉతకడం సులువైంది. ఒకప్పుడు గృహిణులు రోజంతా ఇంట్లోనే బట్టలు ఉతుకుతూ గడిపేవారు. ఇప్పటివరకు ఇది చాలా సులభం. వాషింగ్ మెషీన్ను ఉపయోగించడం చాలా సులభం, మీరు బట్టలు లోపల ఉంచి స్విచ్ నొక్కితే, బట్టలు ఉతకడం కొన్ని నిమిషాల విషయం. అందుకే నేడు వాషింగ్ మెషీన్ అనేది విలాసవంతమైన వస్తువు కంటే ప్రతి ఇంట్లో కనిపించే ఒక ప్రముఖ వస్తువు. వాషింగ్ మెషీన్ వాడటం పెద్ద కష్టమైన పని కానప్పటికీ, దానిని ఉపయోగించేటప్పుడు మనకు తెలియకుండానే కొన్ని తప్పులు జరుగుతుంటాయి. ఈ చిన్న పొరపాట్ల వల్ల, మీ ఖరీదైన వాషింగ్ మెషీన్ చాలా వేగంగా ఉంటుంది. చాలా మంది వారంలో ఒకే రోజున లాండ్రీ చేస్తారు. అందుకే చాలా బట్టలు వాషింగ్ మెషీన్లో లోడ్ అవుతాయి. వాషింగ్ మెషీన్ను నాశనం చేయడంలో ఈ చిన్న అలవాటు పెద్ద పాత్ర పోషిస్తుంది. వాస్తవానికి, ప్రతి వాషింగ్ మెషీన్కు ఒక సామర్థ్యం ఉంటుంది. బట్టలు ఎల్లప్పుడూ దాని సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెషిన్ చేయాలి. ఒకేసారి ఎక్కువ బట్టలు జోడించడం వల్ల యంత్రం ఓవర్లోడ్ అవుతుంది, దాని మోటారు దెబ్బతింటుంది. ఎక్కువ బట్టలు ఉతకాల్సి వస్తే మెషిన్ లో వేయకుండా ఒకేసారి రెండు మూడు సార్లు మెషిన్ లో వేయండి. ఇది యంత్రంపై ఎక్కువ లోడ్ చేయదు, కాబట్టి ఇది య.ంత్రాన్ని పాడు చేయదు. వాషింగ్ మెషీన్లో బట్టలు ఉతికేటప్పుడు, మెషిన్ను ఎల్లప్పుడూ చదున్కైన ఉపరితలంపై ఉంచండి. చాలా సమయాలలో ప్రజలు దానిని అసమతుల్య ఉపరితలంపై ఉంచుతారు, అనగా వాలుగా ఉన్న ఉపరితలం చాలా త్వరగా దెబ్బతింటుంది. యంత్రాన్ని ఉపయోగించిన విధంగా ఉపయోగిస్తే, యంత్రంపై చాలా ఒత్తిడి ఉ ంటుంది. యంత్రం ఆకారం దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది. అంతేకాదు ఆ తడి బట్టలను మెషిన్లో ఉతికిన తర్వాత మెషిన్లో ఎక్కువసేపు ఉంచడం వల్ల వాషింగ్ మెషీన్ పాడయ్యే అలవాటు కొంతమందికి ఉంటుంది. వాషింగ్ మెషీన్లో బట్టలు ఉ తికేటప్పుడు ఒకే సమయంలో ఎక్కువ డిటర్జెంట్లను ఉపయోగించవద్దు.కొంత వరకు అవి నీరు మరియు శక్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అటువంటి పరిస్థితిలో, మరింత డిటర్జెంట్ జోడిరచినప్పుడు, మొత్తం డిటర్జెంట్ దానిలో విడుదలయ్యే నీటితో శుభ్రం చేయబడదు, అప్పుడు అది యంత్రంలో ఘనీభవిస్తుంది. ఇది వాషింగ్ మెషిన్ మోటార్ క్రమంగా జామ్ అవుతుంది. దాన్ని సరిచేయడానికి చాలా డబ్బు వెచ్చించాల్సి వస్తుంది. కొందరైతే తమ బట్టల్లోని వస్తువులను చెక్ చేయకుండానే వాషింగ్ మెషీన్లు వాడుతుంటారు. ఇలా నాణేలు, పిన్నులు, టూత్పిక్ లాంటివి ప్యాంట్లోనే ఉ ంటాయి. అవి వాషింగ్ మెషీన్ యొక్క అంతర్గత భాగాలను దెబ్బతీస్తాయి. కాబట్టి వాషింగ్ మెషీన్లో బట్టలు వేసే ముందు పాకెట్స్ చెక్ చేసుకోండి.

## మగ టైలర్లు అమ్మాయిల శరీర కొలతలు తీసుకోలేరు



ఇకపై మగ టైలర్లు ఆడపిల్లల శరీర కొలతలు తీయడానికి వీల్లేదని మహిళా కమిషన్ తెలిపింది. మహిళల భద్రత కోసం ఉత్తరప్రదేశ్ మహిళా కమిషన్ ఈ చర్యలను ప్రతిపాదించింది. మహిళలను కొలవడం, యోగా, జిమ్లలో బాలికలకు శిక్షణ ఇవ్వకుండా పురుషులను నిషేధించడంతో పాటు అనేక ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పబ్లిక్, వర్క్ప్లేస్లలో మహిళల భద్రతను పెంచేందుకు పాఠశాల బస్సుల్లో మహిళా సెక్యూరిటీ గార్డులను నియమించాలని, మహిళా బట్టల దుకాణాల్లో మహిళా సిబ్బందిని నియమించాలని కమిషన్ సూచించింది.అక్టోబర్ 28న లక్నోలో జరిగిన సమావేశంలో మహిళల భద్రతను పెంపొందించే చర్యలపై చర్చించారు, మహిళా భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో కమిషన్ సభ్యులు పలు సూచనలు చేశారు.ఈ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను ఇంకా నిర్ణయించలేదని, ఆమోదం పొందిన తర్వాత, ఈ ప్రతిపాదనల ముసాయిదాను పాలసీని రూపొందించడానికి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు కమిషన్ సభ్యురాలు మనీషా అహ్లావత్ తెలిపారు. షామ్లీలోని కోచింగ్ సెంటర్లలో ఇప్పుడు జజుప కెమెరా నిఘా మరియు మహిళలకు సరైన విశ్రాంతి గదులు ఉండాలి. మహిళల దుస్తులు విక్రయించే దుకాణాలకు సహాయం కోసం మహిళా సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. సామాజిక కార్యకర్త వీణా అగర్వాల్ రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ మరియు వాణిజ్య ప్రదేశాలలో భద్రతను మెరుగుపరచడం మరియు మహిళలకు మరింత సహాయక వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు.

## భర్త ఇంట్లో రాణిలా జీవించే రాశులు వీరే..!

స్త్రీలు వివాహానికి ముందు ఒక ఇంట్లో, పెళ్లయిన తర్వాత ఒక ఇంట్లో నివసించడం అనాదిగా వస్తున్న ఆచారం. అవును, స్త్రీలు తమ తల్లి ఇంట్లో పెళ్లికి ముందు చాలా స్వేచ్ఛగా మరియు న్యాయంగా నివసిస్తున్నారు, అక్కడ ప్రతిదీ వారి ఇష్టానుసారం జరుగుతుంది. పెళ్లి చేసుకుని భర్త ఇంటికి వెళ్లాక ఆ స్వేచ్ఛను అనుభవించగలవా అని ప్రశ్నిస్తున్నారు.ఈ రాశిలో జన్మించిన మేష, కన్య, వృశ్చిక రాశి స్త్రీలు వారు ప్రవేశించిన గృహంలో రాణిలా జీవించే భాగ్యం కలిగి ఉంటారు.మేషరాశిలో జన్మించిన స్త్రీలు కాస్త తెలివిగా మరియు తెలివిగా ఉంటారు. దీనివల్ల బుకుంఠ గృహంలో ఉన్నవారిని ఎలా లొంగదీసుకోవాలో, ఎదుటివారు తమ మాటలు వినేలా చేస్తారో తెలుసు కాబట్టి మేషరాశిలో పుట్టిన స్త్రీలు భర్త ఇంట్లో కూడా రాణిలా స్వేచ్ఛగా జీవిస్తారు. కన్య రాశిలో జన్మించిన అమ్మాయిలు వివాహ విషయానికి వస్తే చాలా అదృష్టవంతులు. ఈ రాశి స్త్రీలు చాలా ముక్కుసూటిగా ఉ ంటారు మరియు ఎలాంటి తప్పు చేసినా ఎదుర్కొనే వారు కాబట్టి, వారు ఇంట్లో ప్రతి ఒక్కరికీ ప్రేమిస్తారు. అందుకే కన్యారాశిలో జన్మించిన స్త్రీలు తమ భర్త ఇంట్లో రాణులుగా జీవిస్తారు.



## 13 ఏళ్లలోపు పిల్లల తల్లిదండ్రులు ఈ విషయాలను తప్పకుండా నేర్పించాలి



పిల్లల పూర్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే బాధ్యత కూడా తల్లిదండ్రులదే. ఈ పిల్లలను పెంచడం అంత సులభం కాదు. పెంపకంలో కాస్త మార్పు వచ్చినా పిల్లల భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది.కాబట్టి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు యుక్తవయస్సు రాకముందే ఈ విషయాలను నేర్పించాలి. అలాంటప్పుడు పిల్లలకు నేర్పాల్సిన జీవిత పాఠాలు ఏమిటి? పూర్తి సమాచారం ఇదిగో. పిల్లలకు తల్లిదండ్రులంటే సరిపోదు. తల్లిదండ్రులు వారి పెంపకంపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. కానీ ఈరోజుల్లో తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగం చేయడం వల్ల పిల్లలకు ఏమీ నేర్పించే సమయం లేదు. ఇది పిల్లల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. అంతేకాదు చిన్నతనంలో పిల్లలకు ఏం నేర్పించినా.. ఆ విషయాలను త్వరగా నేర్చుకుంటారు. కాబట్టి పిల్లలకి 13 ఏళ్లు వచ్చేలోపు జీవితానికి అవసరమైన ఈ విషయాల గురించి పిల్లలకు నేర్పించడం చాలా ముఖ్యం. నేటి పిల్లలకు డబ్బు విలువ తెలియదు కాబట్టి వారికి ఈ విషయం నేర్పడం చాలా ముఖ్యం. భవిష్యత్తు కోసం డబ్బు ఎలా పొదుపు చేయాలి, డబ్బు ఎలా ఖర్చు చేయాలి తదితర విషయాలు నేర్పించాలి. దీనివల్ల పిల్లలు అనవసరంగా డబ్బు ఖర్చు చేయకుండా ఉంటారు నేటి యుగంలో, రోజుకు ఇరవై నాలుగు గంటలు సరిపోవు. కాబట్టి మీ పిల్లలకు చిన్న వయస్సులోనే సమయ నిర్వహణ గురించి నేర్పించండి. టాస్క్లకు ప్రాధాన్యత ఇవ్వడం, ఉన్న పరిమిత సమయంలో పనిని ఎలా పూర్తి చేయాలి, టైమ్టేబుల్ ఎలా తయారు చేయాలనే విషయాలను నేర్పిస్తే పిల్లలు పెద్దయ్యాక తమ పనులను చక్కగా, సమయానికి పూర్తి చేస్తారు.కొంతమంది పిల్లలు చిన్న విషయాలను పెద్ద విషయాలుగా తీసుకుంటారు. కాకపోతే ఎలాంటి భావోద్వేగాలు వ్యక్తం చేయరు. పిల్లలకు 13 ఏళ్లు రాకముందే ఈ విషయాన్ని తెలియజేయడం ప్రతి తల్లిదండ్రుల విధి. ఈ సున్నితమైన సబ్జెక్టులు భావోద్వేగాలను పంచుకోగలవు మరియు పరిస్థితికి అనుగుణంగా వాటిని నియంత్రించగలవు.

## ఏ రోజున 'జుట్టు గోళ్లు' కత్తిరించుకోవాలి?

మనం మంచి చేయాలి, చెడు చేయకూడదు అని మన పెద్దలు చెబుతూనే ఉంటారు. అలాగే జుట్టు కత్తిరించుకోవాలన్నా, గోళ్లు కత్తిరించుకోవాలన్నా ఈరోజు మంచి రోజు కాదని అంటారు. జుట్టును ఏ రోజు కత్తిరించాలి, ఏ రోజు గోళ్లు కత్తిరించాలి అనే సందేహం చాలా మందికి ఉంటుంది. నిజానికి కొందరు ఏ మాత్రం ఆలోచించకుండా గోళ్లను కత్తిరించుకుంటారు లేదా పెరిగిన వెంటనే జుట్టు, గడ్డం పెరిగిన వెంటనే కత్తిరించుకుంటారు. అయితే, ఈ తప్పులు చేయవద్దు. ఎందుకంటే, అలాంటి పొరపాట్లు, మీకు ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు మొదల్కెనవి ఉండవచ్చు. మీపై గ్రహాల ప్రభావం వల్ల పేదరికంలో మునిగిపోయే ప్రమాదం కూడా ఉంది. సైన్స్ ప్రకారం, జుట్టు కత్తిరించడానికి ఉత్తమ సమయం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య.సోమవారం జుట్టు కత్తిరించుకోవడం వల్ల ఆదాయం పెరుగుతుంది. ఇంట్లో ఒకే కొడుకు ఉన్నవారు, సంతానం ఆశించే వారు సోమవారాల్లో జుట్టు కత్తిరించుకోకూడదు. మంగళవారం అంగారకుడితో సంబంధం కలిగి ఉంటుంది. అంగారకుడిని ధైర్యం యొక్క అంశంగా పరిగణిస్తారు. మంగళవారం నాడు గోళ్లు కత్తిరించడం, జుట్టు కత్తిరించడం వల్ల కోపం పెరుగుతుంది. ఆయుర్దాయం కూడా తగ్గుతుంది. బుధవారం జుట్టు కత్తిరించడం వలన బుధుడు స్థానం బలపడుతుంది మరియు నిరుద్యోగులకు మంచి ఉ ద్యోగం మరియు ఆదాయం పెరుగుతుంది. గురువారం బృహస్పతితో సంబంధం కలిగి ఉంటుంది మరియు ఈ రోజు అలాంటి పనులు చేస్తే లక్ష్మీ దేవి కోపం తెప్పిస్తుంది. శుక్రవారం లక్ష్మీదేవికి ఇష్టమైన రోజు. ఈరోజు ఇలాంటి పనులు చేస్తే మంచి ఫలితాలు రావు. ఆర్థిక నష్టం ఉంటుంది. అలాంటివి శనివారాల్లో కూడా చేయకూడదు. ఇలాంటి పనులు చేస్తే ఆకస్మిక మరణం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఆదివారాల్లో ఇలాంటి పనులు చేయడం వల్ల ప్రతికూల ప్రభావం పడి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. పంచమి, సప్తమి, త్రయోదశి తిథిలలో ఇలాంటివి చేయడం మంచిది.





## ఇలా చేస్తే బంధం బలపడుతుంది

భార్యాభర్తల బంధం దృఢంగా ఉండాలంటే ఇలాగే ఉండాలి అంటున్నారు ఆచార్య చాణక్యుడు. ఉదయం లేవగానే భార్యాభర్తలు కలిసి కొన్ని పనులు చేయాలి. ఇది వారి రోజంతా మరియు వైవాహిక జీవితాన్ని మెరుగుపరుస్తుందని చాణక్య నీతిలో పేర్కొనబడిరది. దంపతులు తమ విభేదాలను వెంటనే పరిష్కరించుకోవాలి. అంతేకాకుండా, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుని, ఈ విషయాలపై ఎక్కువ శ్రద్ధ వహిస్తే, ఇద్దరి మధ్య సంబంధం మరింత బలపడుతుంది. మీ భాగస్వామికి తగినంత సమయం ఇవ్వండి: సమయం అనేది ప్రతి సంబంధాన్ని బలపరిచే ఆయుధం. ఒకరికొకరు సమయం కేటాయించడం వల్ల సంబంధాన్ని కొనసాగించవచ్చు. ఈ రోజుల్లో, వర్కింగ్ కపుల్స్ కలిసి గడిపేందుకు చాలా సమయం లేదు. దీంతో భార్యాభర్తల మధ్య దూరం పెరుగుతుంది. తద్వారా సంబంధం మరింత బలహీనపడిరది. ఈ కారణంగా మీ భాగస్వామి కోసం సమయం కేటాయించడానికి ప్రయత్నించండి. సంభాషణ అవసరం: దంపతులిద్దరూ వాదించుకుంటున్నప్పుడు, ఒకరు మౌనంగా ఉండటం చాలా అవసరం. లేకుంటే మాట పెరిగి వైవాహిక జీవితం నాశనం అవుతుంది. అలాగే, మీ భాగస్వామి ఏద్కెనా విషయంలో కోపంగా ఉంటే, ప్రేమపూర్వక సంభాషణ ద్వారా కోపాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించండి. నేనెందుకు మాట్లాడాలి అనే అహంభావం ఉంటే రిలేషన్షిప్లో పగుళ్లు ఏర్పడతాయి కాబట్టి అన్నీ సంభాషణ ద్వారానే పరిష్కరించుకోవాలి. తప్పులను అంగీకరించే గుణం కలిగి ఉండండి: తప్పు ఎవరిది అని చెప్పకండి, కొన్నిసార్లు తెలిసి లేదా తెలియక తప్పులు జరుగుతాయి. దీని వల్ల చాలా సార్లు భాగస్వామి మనసు గాయపడుతుంది. ఈ సందర్భంలో, మీ జీవిత భాగస్వామికి సారీ చెప్పడానికి సంకోచించకండి. క్షమాపణ అడగడం వల్ల సంబంధంలో చీలిక ఏర్పడదు. భార్యాభర్తలిద్దరూ ఈ కొన్ని విషయాలపై శ్రద్ధ వహిస్తే వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది.

## బహుముఖ ప్రజ్ఞాశాలి జీడిగుంట



ప్రముఖ సినీ రచయిత, ప్రయోక్త, సాహితీవేత్త, కథలు, నాటకాలు, నాటికలు, నవలలు, సినిమా మాటల రచయిత జీడిగుంట రామచంద్ర హైదరాబాద్ రేడియో కేంద్రంలో 28 ఏళ్ల పాటు పనిచేసి పదవీ విరమణ చేశారు. హైదరాబాదు, ఆకాశ వాణిలో ప్రసారమైన 'కార్మికుల కార్యక్రమం'లో ఆయన బాలయ్యగా సుపరిచితులు. అందులోని చిన్నక్క, ఏకాంబరం, బాలయ్య పాత్రలు అప్పట్లో ఎంతో పాప్యులర్ అయ్యాయి. జీడిగుంట రామచంద్ర మూర్తి ప్రముఖ సాహితీవేత్త. రేడియో నాటకాలు రాయడం, వాటిల్లో నటించడంబీ కథలు, నాటికలు, నవలలు, సినిమాలకు సంభాషణలు, అనువాద వ్యాసాల రచన... ఇలా అన్నింట్లో తన కలానికున్న సత్తా చాటారు. 1940లో ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో జన్మించిన జీడిగుంట రామచంద్ర మూర్తి విద్యాభ్యాసం అనంతరం వరంగల్ సహకార బ్యాంకులో కొంతకాలం ఉద్యోగంచేశారు. ఆ తర్వాత కొన్నాళ్లపాటు విద్యాశాఖలో కూడా పనిచేశారు. 1971లో ఆకాశ వాణిలో ప్రయోక్తగా చేరి.. పూర్తిస్థాయి రేడియో కళాకారుడిగా కొనసాగారు. హంసగమన.. ఆయన రాసిన తొలి కథ. ఆ తర్వాత 400 కథలు, 40 నాటకాలు, 8 నవలలు రాశారు రేడియో, టెలివిజన్, సినిమాల ద్వారా ఆయన రచనలు ప్రాచుర్యం పొందాయి. ఆయన ప్రముఖ తెలుగు రచయిత. ఆయన ఆలిండియా రేడియో, హైదరాబాదు కేంద్రంలో 28 సంవత్సరాల పాటు తన సేవలనందించారు. కేవలం రచనపై ఉన్న ఆసక్తితోనే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో ప్రభుత్వ ఉద్యోగం వదులుకుని ఆకాశ వాణిలో అడుగుపెట్టి పదవీ విరమణ వరకు అందులోనే ఉండి పోయారాయన.. ఆయన "కుటుంబ నియంత్రణ" విభాగంలో స్క్రిప్ట్ రచయితగా, తర్వాత "నాటక విభాగం"లో కార్యక్రమ నిర్వహణాధికారిగా పనిచేశారు. అలాగే ప్రయోక్తగా మల్లాది వెంకట కృష్ణమూర్తి (మందాకిని), ముదిగొండ శివప్రసాద్ (అనుభవ మంటపం), వాసిరెడ్డి సీతాదేవి (ఉరితాడు), యండమూరి వీరేంద్రనాథ్ (నిశ్శబ్దం నీకూ నాకూ మధ్య) లాంటి ప్రముఖ రచయితల నవలలను రేడియో నాటకాలుగా ప్రసారం చేశారాయన. రేడియోలో ఆదివారాల్లో వచ్చే "కార్మికుల కార్యక్రమం"లో "బాలయ్య"గా ఆయన పాత్ర పోషించారు. చిన్నక్క, ఏకాంబ రం పాత్రలతో పాటు బాలయ్యగా శ్రోతలు ఆయనను ఆదరించారు. సుమారు నాలుగేళ్లు ఈ కార్మికుల కార్యక్రమాన్ని నిర్వహించి రికార్డు సృష్టించారు. ఆయన ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించిన అమెరికా అబ్బాయి సినిమాకు కథ రాసారు. దుక్కి పాటికి రేడియో వాళ్లంటే ఎంతో అభిమానం. ఆ చిత్రానికి ప్రముఖ రేడియో ఆర్టిస్ట్ ఎర్రమనేని చంద్ర మౌళి మాటలు రాశారు. తర్వాత ఈ ప్రశ్నకు బదులేది, పెళ్లిళ్లోయ్ పెళ్లిళ్లు అనే సినిమాలకు సంభాషణలు రాశారు. మరో మాయాబజార్, అమృత కలశం చిత్రాలకు సహ రచయితగా వ్యవహరించారు. టెలివిజన్‌లో బాగా ప్రేక్షకాదరణ పొందిన 'మనోయజ్ఞం' సీరియల్‌కు 40 ఎపిసోడ్లకు స్క్రిప్ట్ రాశారు. నిన్నటి కొడుకు కథలు, అశ్రు ఘోష (నాటకం)- 2004 తెలుగు విశ్వ విద్యాలయ సాహితీ అవార్డు లభించింది. ప్రేమకు మిగిలింది, గోదానం, అమూల్యం, నిన్నటి కొడుకు, అమ్మకో ముద్దు, కథలు, వెండితెర సాక్షిగా, గుడిలో పువ్వు ఆయన ప్రముఖ రచనలు. ఆయనకు ముగ్గురు కొడుకులు. ఇద్దరు కొడుకులు అమెరికాలో ఉంటారు. రెండో కుమారుడు జీడిగుంట శ్రీధర్ టీవీ సీరియళ్లలో నటుడు. మనుమరాలు వీణా సాహితి కూడా పాటల రచయిత్రి. ఆమె అలా మొదల్కైంది సినిమాలో పాటలను వ్రాసారు. చాట్ల శ్రీరాములు నెలకొల్పిన "ప్రతిభా పుర స్కారం" 2015 సంవత్సరానికి గానూ లభించింది. 2015 మన్మధ నామ సంవత్సర కళారత్న పురస్కారాన్ని "సాహిత్యం" విభాగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంద జేసింది. సారా నిషేధ ఉద్యమంపై రచించిన 'పరివర్తన'కు ఉత్తమ రచయితగా నంది అవార్డు, 'ఊర్మిళ-ఉగాది రచనల పోటీ'కు ద్వితీయ ఉత్తమ రచయితగా నంది అవార్డు, దూరదర్శన్‌లో ప్రసారమైన 'పునరపి' సీరియల్‌కు ఉత్తమ టెలిఫిల్మ్ రచయితగా నంది అవార్డు, 'భర్తృహరి సుభాషిత కథలు' లఘుచిత్రాలకు ఉత్తమ కథా రచయితగా నంది అవార్డు, "గుండెపోటు" అనే కథకు 2007 సంవత్సర సోమేపల్లి సాహితీ పురస్కారం అందుకున్నారు. కారోనా కాటుకు బల్కై రామచంద్ర మూర్తి తన 80వ యేట 2020, నవంబర్ 10న హైదరాబాదులోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

## తొలి రాజకీయ సంస్థ స్థాపకుడు
# సురేంద్రనాథ్ బెనర్జీ



సర్ సురేంద్రనాథ్ బెనర్జీ (1848 నవంబరు 10 – 1925 ఆగస్టు 6) బ్రిటిష్ రాజ్ కాలంలో భారత రాజకీయ నాయకులలో ఒకడు. తొలి భారతీయ రాజకీయ సంస్థలలో ఒకట్కైన ఇండియన్ నేషనల్ అసోసియేషన్‌ను స్థాపించాడు. దీని ద్వారా ఆనందమోహన్ బోస్ తో కలిసి 1883, 1885 లలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ రెండు సెషన్లకు నాయకత్వం వహించాడు. బెనర్జీ తరువాత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా మారారు. కాంగ్రెస్ మాదిరిగా కాకుండా మోంటాగు-చెల్మ్స్‌ఫోర్డ్ సంస్కరణలను స్వాగతించాడు. చాలా మంది ఉదారవాద నాయకులతో అతను కాంగ్రెస్ నుండి నిష్క్రమించి, 1919 లో ఇండియన్ నేషనల్ లిబరేషన్ ఫెడరేషన్ అనే కొత్త సంస్థను స్థాపించాడు. అతను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యులలో ఒకడు. సురేంద్రనాథ్ బెనర్జీ బెంగాల్ ప్రావిన్స్ లోని కలకత్తా (కోల్‌కతా) లో బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. అతని తండి దుర్గా చరణ్ బెనర్జీ వైద్యుడు, ఉదారవాద, ప్రగతిశీల ఆలోచనలు గలవాడు అతని తండ్రి అతనిపై తీవ్ర ప్రభావం చూపాడు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందిన తరువాత, అతను 1868 లో రోమేష్ చుందర్ దత్, బిహారీ లాల్ గుప్తాతో కలిసి ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలను రాయడానికి ఇంగ్లాండ్ వెళ్ళాడు. అతను 1869 లో పోటీ పరీక్షలో నెగ్గినప్పటికీ, అతను తన వయస్సును తప్పుగా చూపించాడనే వాదనతో అతనిని నిషేధించారు. బెనర్జీ 1871 లో మళ్లీ పరీక్షను రాసి విజయం పొంది సిల్‌హెట్‌లో అసిస్టెంట్ మేజిస్ట్రేట్‌గా నియామకం పొందాడు. బెనర్జీ లండన్‌లోని యూనివర్సిటీ కాలేజీలో తరగతులకు కూడా హాజరయ్యాడు. అతను 1871 లో చివరి పరీక్షలు రాసి 1871 ఆగస్టులో భారత దేశానికి తిరిగి వచ్చాడు. 1874 లో, బెనర్జీ లండన్ తిరిగి వచ్చి మిడిల్ టెంపుల్ లో విద్యార్థి అయ్యాడు. బ్రిటీష్ వారి పట్ల విసుగు చెంది భారతదేశానికి తిరిగి వచ్చాడు. అతను ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో (1874-1875), ఎడ్మండ్ బుర్కే, ఇతర ఉదార తత్వవేత్తల రచనలను అధ్యయనం చేశాడు. ఈ రచనలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేసిన నిరసనలలో అతనికి మార్గనిర్దేశం చేశాయి. అతన్ని ఇండియన్ బుర్కే అని పిలిచేవారు. 1882 లో అతను స్థాపించిన రిప్పన్ కాలేజీ (ఇప్పుడు సురేంద్రనాథ్ కాలేజీ)లో ఇంగ్లీష్ ప్రొఫెసర్ అయ్యాడు. అతను జాతీయవాద, ఉదారవాద రాజకీయ అంశాలతో పాటు భారతీయ చరిత్రపై బహిరంగ ప్రసంగాలు చేయడం ప్రారంభించాడు. అతను జూల్కై 26, 1876 న ఆనందమోహన్ బోస్‌తో కలిసి తొలి భారతీయ రాజకీయ సంస్థలలో ఒకట్కైన ఇండియన్ నేషనల్ అసోసియేషన్‌ను స్థాపించాడు. 1878 లో భారతీయ ప్రజలను బోధించడానికి జరిగిన సమావేశంలో ఆయన ఇలా అన్నాడు, "హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, పరేసీల మధ్య శాంతి, సద్భావనల గొప్ప సిద్ధాంతం, మన దేశ ప్రగతి అన్ని వర్గాల మధ్య. "ఏకత్వం" అనే పదాన్ని అందులో మెరిసే బంగారం అక్షరాలు చెక్కనివ్వండి... మా మధ్య మత భేదం ఉండవచ్చు, సామాజిక వ్యత్యాసం ఉండవచ్చు. కానీ మనమందరం కలుసుకునే ఒక సాధారణ వేదిక ఉంది. ఇది మన దేశ సంక్షేమం వేదిక ". ఐసిఎస్ పరీక్షలకు హాజరయ్యే భారతీయ విద్యార్థులకు వయోపరిమితి సమస్యను పరిష్కరించడానికి అతను ఈ సంస్థను ఉపయో గించాడు. భారతదేశంలో బ్రిటీష్ అధికారులు దేశవ్యాప్తంగా ప్రసంగాల ద్వారా చేసిన జాతి వివక్షను ఆయన ఖండిరచాడు. ఇది తనను బాగా ప్రాచుర్యం పొందేట్లు చేసింది. 1879 లో అతను ది బెంగాలీ అనే వార్తాపత్రికను స్థాపించాడు. 1883 లో, తన వార్తా పత్రికలో వ్యాఖ్యలను ప్రచురించినందుకు బెనర్జీని అరెస్టు చేసినప్పుడు, కోర్టు ధిక్కారంలో బెంగాల్ అంతటా, ఆగ్రా, ఫైజాబాద్, అమృత్‌సర్, లాహౌర్, పూణే లలో హర్తాళ్ళు, నిరసనలు చెలరేగాయి. భారత జాతీయ కాంగ్రెస్ గణనీయంగా విస్తరించింది. కలకత్తాలో జరిగిన వార్షిక సమావేశానికి భారత దేశం నలుమూలల నుండి వందలాది మంది ప్రతినిధులు వచ్చారు. 1885 లో బొంబాయిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ స్థాపించిన తరువాత, బెనర్జీ 1886 లో వారి సాధారణ లక్ష్యాలు, సభ్యత్వాల కారణంగా తన సంస్థను అందులో విలీనం చేశాడు. 1895 లో పూనాలో, 1902 లో అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 1905 లో బెంగాల్ ప్రావిన్స్ విభజనను నిరసించిన ప్రజా నాయకులలో సురేంద్రనాథ్ ఒకడు. బెనర్జీ ఈ ఉద్యమంలో ముందంజలో ఉన్నాడు. బెంగాల్, భారతదేశం అంతటా నిరసనలు జరిగి, విస్తృతమైన ప్రజా మద్దతును పొందాడు. ఇది చివరికి 1912 లో బెంగాల్ విభజనను తిప్పికొట్టడానికి బ్రిటిష్ వారిని బలవంతం చేసింది. భారత నాయకుల్కైన గోపాల్ కృష్ణ గోఖలే, సరోజిని నాయుడులకు బెనర్జీ పోషకునిగా మారారు. మితవాద కాంగ్రెస్ సీనియర్ - మోస్ట్ నాయకులలో బెనర్జీ కూడా ఒకడు. విప్లవం, రాజకీయ స్వాతంత్ర్యాన్ని సమర్థించిన వారు బాల గంగాధర్ తిలక్ నేతృత్వంలో 1906 లో పార్టీని వీడారు. దేశంలో తయారైన వస్తువులను సమర్థించాడు. 1909 లో మోర్లే-మింటో సంస్కరణలకు బెనర్జీ మద్దతు ఇచ్చాడు.

# ఇదేం ప్రజాస్వామ్యం!



"తమది ప్రపంచంలో అత్యంత గొప్ప ప్రజాస్వామ్య దేశంగా తమకు తామే కితాబు ఇచ్చుకుంటూ గొప్పలు చెప్పు కొనే అమెరికాలో, ఇప్పటివరకు ఒక మహిళను అధ్యక్షురాలిగా ఎన్నుకోలేని దుస్థితి. దీనినే మనం "పేరు గొప్ప ఊరుదిబ్బ" అంటాం. మంచి విద్యార్హతలు, విశేషమైన పరిపాలనా అనుభవం. దేశానికి ఉపాధ్యక్షురాలిగా విశేష సేవలు చేసి ప్రశంసలు పొందిన మహిళ కమలా హారిస్ ఓటమి చెందడం ఆశ్చర్యం. దాదాపు అన్ని ప్రీపోల్ సర్వేలు ఆమె ఈ సారి అధ్యక్ష పీఠం ఎక్కడం ఖాయం అంటూ ఊదరగొట్టాయి. ముఖాముఖి వాగ్దాటిలో కూడా ట్రంప్‌ను కమలా హ్యారిస్ నిలవరించింది. మంచి వక్తగా పలువురి మన్ననలు పొందింది. అయినా ఇలా ఎందుకు జరిగింది? లోపం ఎక్కడుంది? కమలా హారిస్ ఓటమి అనేక ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రాజకీయ నాయకత్వంలో లింగ సమానత్వానికి అమెరికాలో చోటు లేదా? అత్యున్నత అధ్యక్ష పదవికి మహిళలు పనికిరారా? గొప్ప ప్రజాస్వామిక దేశంలో రాజకీయ రంగంలో మహిళల ఎదుగుదలకు అడ్డంకులేమిటి? అమెరికాలో మహిళలు 20వ శతాబ్దం ప్రారం భంలో రాజకీయ ప్రాతినిధ్యానికి పోరాటం చేశా రు. 1920లో రాజ్యాంగానికి 19వ సవరణను ఆమోదించడం ద్వారా మహిళలకు ఓటు హక్కు కల్పించబడిరది. అయితే, సుమారు శతాబ్దం పాటు రాజకీయ కార్యాలయాలలో మహిళలకు ప్రాతినిధ్యం నామమాత్రంగా ఉంది. 2023 నాటికి, మహిళలకు కాంగ్రెస్ స్థానాలలో కేవలం 28 శాతం మాత్రమే అవకాశం దక్కింది. జనా భాలో (సుమారు 50.5%) మహిళలు ఉన్నా .. పార్టీలలో అధికార పదవులకు మహిళలకు ఇవ్వడానికి అమెరికా సమాజం ముందుకు రాలేదు. పార్టీ నాయకత్వంలో, ప్రభుత్వ పదవుల్లో మహిళలకు గుర్తింపు లేదు. ఇది మహిళల పట్ల అమెరికా వ్యవస్థ చూపుతున్న వివక్ష కాదా! ఇదేం ప్రజా స్వామ్యం. ఇదేమి అగ్రరాజ్య లక్షణం? మొదటి సారి మహిళా అధ్యక్షురాలిగా 1972లో డెమొక్రాటిక్ నామినేషన్ కోసం ఒక మహిళ పోటీ చేసినప్పుడు ఈ చర్చ ముందుకు వచ్చింది. అప్పటి నుండి, హిల్లరీ క్లింటన్, ఎలిజబెత్ వారెన్ వంటి ప్రముఖ వ్యక్తులు అధ్యక్షత్వాన్ని కోరారు. కానీ ఎవరికీ ఈ అధ్యక్ష పీఠం దక్కలేదు. 2016లో క్లింటన్ అభ్యర్థన ఒక మైలురాయిగా చరిత్రలో నిలిచింది. ఆమె ప్రజా ఓటును గెలిచినా, ఎలక్ట్రోరల్ కాలేజీలో ఓడిపోయింది. ఇది కేవలం ఓటరు మద్దతుకు మించి ఉన్న వ్యవస్థాపక సవాల్‌గా అక్కడ ఎన్నికల వ్యవస్థ నిర్మాణం అలా ఉంది. కమలా హారిస్‌తో పోలిస్తే ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవికి సరితూగుతాడా!? నిజానికి కమలా హారిస్ కంటే డొనాల్డ్ ట్రంప్ ఎందులో గొప్ప? ఆయన బడా వ్యాపారవేత్త. కానీ వ్యాపారంలో నిజాయితీ లేదు. అత్యధిక ధనవంతుడు. అయినా ప్రభుత్వానికి ట్యాక్సులు ఎగ్గొడతాడు. ట్రంప్ వ్యక్తిగతంగా నిజాయితీ లేని స్త్రీలోలుడు. అనేక ల్కెంగిక కేసులు తన పైన ఉన్నాయి. అమెరికాలో పలు కోర్టులలో అనేక ఆర్థిక నేరాల్లో నిందితుడు. వ్యాపారంలో మోసపు ఎత్తుగడలు వేయడం ఆయనకు హాబీ. వ్యాపార లెక్కలు అంతా ఫేకే. ట్యాక్సుల ఉల్లంఘన, ఎగవేతలూ మామూలే. తన క్రింద పనిచేసే మహిళా ఉద్యోగులపై ల్కెంగిక వేధింపు కేసులు ఉన్నాయి. లంచాలు ఇచ్చి కేసులు లేకుండా చేసుకోవటంలో దిట్ట. అనేక సార్లు ట్రంప్ ప్రవర్తనపై కోర్టు మొట్టికాయలు వేసింది. ఎన్నికల్లో తన ప్రత్యర్థులను గౌరవించడు. మహిళ అని మొహం కూడా చూడకుండా దూషణలు చేశారు. కమలా హారిస్ రంగును హేళన చేశాడు., ఆమె డ్రస్‌పై కూడా కామెంట్ చేశాడు.. తన ఆకారం అందం చూసుకోడు గానీ ఇతర మహిళలపై బాడీ షేమింగ్ కామెంట్లు చేస్తాడు. ఒకరకంగా మహిళలను గౌరవించని సంస్కార హీనుడు ట్రంప్. అమెరికాలో మహిళల ప్రాతినిధ్యానికి అనేక వ్యవస్థాపక అడ్డంకులు ఉన్నాయి. ఎన్నికల మార్గదర్శకత్వం లేదు. మహిళా పార్టీల నిర్మాణాలు తక్కువ. స్థాపిత రాజకీయ నెట్‌వర్క్‌ల నుండి మద్దతు లభించలేదు. పార్టీలో, ప్రభుత్వంలో మహిళా నాయకుల కొరత కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ప్రచార నిధులు పెద్ద అడ్డంకి. అమెరికా రాజకీయ ప్రచా రాలు ఖరీద్కెనవి. మహిళలకు తమ పురుష సహచరుల కంటే ఫండిరగ్ వనరులు చాలా తక్కువ లభించాయి. అమెరికా పేరుకే అగ్రరాజ్యం. అక్కడ మహిళల ల్కెంగిక వేధింపులు తక్కువ కాదు. వ్యభిచారం, డ్రగ్, గన్ కల్చర్ ఎక్కువ. నల్లవారి పట్ల జాతి వివక్షత ఇప్పటికీ కొనసాగుతోంది. సామాజిక, ఆర్థిక రాజకీయాలలో మహిళలు బాగా వెనుకబడి ఉన్నారు. భారతీయుల ప్రతిభ అంటే గిట్టదు. వారి వివాహ వ్యవస్థ విడాకులు లేకుండా దీర్ఘకాలం దాంపత్య జీవితం గడపగలగడంపై వారికి అసూయ. భారతీయులు తమ సంపాదనను పొదుపుగా వాడటంపై స్థానిక అమెరికా ప్రజలకు ఈర్ష. అందుకే భారతీయ మూలాలు ఉన్న కమలా హారిస్ ఓటమికి అనేక కారణాలలో ఇవి కూడా తోడ్పడ్డాయి. అమెరికాలో ఒక మహిళా అధ్యక్షురాలిగా కమలా హారిస్ ఓడినా...ట్రంప్ గెలిచినా, అమెరికా గొప్పతనం ఇకముందు కూడా వెలిగిపోతుంది అనుకోవడం ఒట్టి భ్రమ మాత్రమే. ట్రంప్ అమెరికాను ఉద్ధరిస్తాడు అనుకోవడం భ్రమే. ఎందు కంటే... ఆర్థికంగా అమెరికా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అనేక కంపెనీలు, బ్యాంకులు దివాలా తీశాయి. చ్కెనా ఉత్పత్తులతో పోటీపడే పరిస్థితి లేదు. అమెరికా డాలర్ వన్నె తగ్గింది. అనేక మందికి కొవిడ్ తర్వాత ఉద్యోగాలు రోజుకు వేల సంఖ్యలో ఊడుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ నోటి దురుసుతనంతో యూరప్ సంబంధాలు కూడా అంతంత మాత్రమే. ఇతర దేశాలకు అమెరికా పరిశ్రమలు వలస పోతున్నాయి. రష్యా, చ్కెనా, ఇండియా నార్త్ కొరియా, జపాన్ బంధాలు బలపడుతున్నాయి. పాలస్తీనా సమస్య తీరకపోవడానికి అమెరికా ఏకపక్ష స్వార్థ ప్రయోజనాలే కారణం. ట్రంప్ వల్ల నెతన్యాహు యుద్ధంలో మరింతగా రెచ్చిపోనున్నాడు. ట్రంప్ ఇజ్రాయిల్‌కి మొదటి నుండి మద్దతు పలుకుతుంది. యుద్ధం ట్రంప్ వల్ల మరింతగా గల్ఫ్‌కు పాకి ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా...? రాబోయే కాలమే తీర్పు చెబుతుంది.

# వైజ్ఞానిక శాస్త్రంతో ఉజ్వల భవిత




నాటి పాత రాతి యుగం నుంచి నేటి డిజిటల్-ఏఐ యుగం వరకు మానవాళి జీవనశ్కెలిలో ఎనలేని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అంతర్జాలంతో భూమి కుగ్రామం అయిపోయింది. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం వెలిసింది. దేశాల సరిహద్దులు వెలవెలబోతున్నాయి. వేల కిమీ దూరాలు క్షణాల్లో ఆడియోవీడియో కాల్స్ ద్వారా దగ్గరవుతున్నాయి. వ్యవసాయం, విద్య, వైద్యం, సమాచార వితరణ లాంటి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకనాడు ఊహకందని ఇలాంటి అద్భుత నవ్య జీవన విధానాలు వైజ్ఞానిక సాంకేతిక శాస్త్రాల వల్లనే సుసాధ్యం అవుతున్నది. నేటి ఆవిష్కరణ రేపు పాతబడి పోతున్నది. సైన్స్ లేదా వైజ్ఞానిక శాస్త్రం పరిష్కరించని సమస్యలు ఉండడం లేదు. వైజ్ఞానిక శాస్త్ర మాద్యమంగా సాంకేతిక ప్రగతి కొత్త పుంతలు తొక్కుతున్నది. మానవాళి అన్ని సమస్యలకు సరైన పరిష్కారాలు దొరుకుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పౌర సమాజ సుస్థిరాభివృద్ధి, శాంతియుత సహజీవనానికి వైజ్ఞానిక శాస్త్రం విప్లవాత్మక భూమికను నిర్వహిస్తున్నది. ఇలాంటి విషయాలన్నింటినీ గమనిస్తున్న యునెస్కో 2002 నుంచి ప్రతి ఏట 10 నవంబర్ రోజున "శాంతి, అభివృద్ధికి ప్రపంచ వైజ్ఞానిక దినం (వరల్డ్ సైన్స్ డే ఫర్ పీస్ అండ్ డెవలప్‌మెంట్)"ను పాటిస్తున్నది. "సుస్థిరాభివృద్ధికి అంతర్జాతీయ వైద్నానికశాస్త్ర దశాబ్దం 2024-33 (ఇంటర్నేషనల్ డికేడ్ ఆఫ్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ 2024-33)" సమన్వయంతో శాంతి, అభివృద్ధికి ప్రపంచ వైజ్ఞానిక దినం వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా యువత, వైజ్ఞానికేతర సమూహాలను ఏకం చేస్తూ డిజిటల్ ప్రపంచపు సైన్స్ పాత్రను వివరించుట జరుగుతుంది. శాంతి, అభివృద్ధికి ప్రపంచ వైజ్ఞానిక దినం-2024 థీమ్‌గా "వైజ్ఞానిక శాస్త్రం ఎందుకు ముఖ్యం - మనసు నిమగ్నంతో శక్తివంతమైన భవిష్యత్తు (వై సైన్స్ మ్యాటర్స్ - ఎంగేజింగ్ మైండ్స్ అండ్ ఎంపవరింగ్ ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సుస్థిర సమాజ స్థాపనలో సైన్స్‌తో పాటు సైంటిస్టుల భూమికను కూడా సామాన్య జనాలకు అవగాహన కల్పించడం, సైన్స్ అందిస్తున్న అద్భుత ఫలితాలతో మానవజాతి శాంతియుతంగా, సమగ్రాభివృద్ధి దిశగా దినదినం వడివడిగా అడుగులు వేస్తున్నది. మన జీవితాల్లో ఆర్థిక, సామాజిక, పర్యావరణ మార్పులకు పునాదిగా సైన్స్ ఆవిష్కరణలు నిలుస్తున్నాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రధాన భూమికను వైజ్ఞానిక శాస్త్రమే నిర్వహిస్తూ, మన ఉజ్వల శాంతియుత భవితకు ఊతం ఇస్తున్నది. శాంతి, అభివృద్ధికి ప్రపంచ సైన్స్ దినం వేదికగా ప్రజల్లో సైన్స్ పట్ల అవగాహన కల్పించడం, ప్రపంచ మానవాళిని ఏకం చేయడం, ప్రపంచ శాంతికి ఆజ్యం పోయడం, సమాజోన్నతికి సైన్స్‌ను వినియోగించడం, శాస్త్ర పరిశోధనలను కొనసాగించా ల్సిన అవసరాన్ని చర్చించడం, సైన్స్ అందిస్తున్న ఫలాలతో మన ద్కెనందిన జీవితాల్లో వచ్చిన మార్పులను వివరించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. వైజ్ఞానికశాస్త్ర కత్తికి రెండు వైపుల పదును ఉంటుందని గమనిస్తూ సైన్స్ అండ్ టెక్నాలజీ దుర్వినియోగాల నష్టాలను క్షుణ్ణంగా వివరించడం కూడా జరగాలి. స్థానిక స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు సైన్స్ ఆవిష్కరణలతో వచ్చిన టెక్నాలజీలను వ్యక్తులు, సంస్థలు, విద్యాలయాలు వివరించడం నిరంతరం కొనసాగాలి. తమలో ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకునే సందర్భంగా ఈ వేదికలను వినియోగించు కోవడం, సైన్స్ అండ్ టెక్నాలజీలను మానవాభివృద్ధికి, సమాళ్లను అధిగమించే దిశగా సమర్థవంతంగా వాడుకోవడం, సైంటిస్టులను గౌరవించడం, సైన్స్ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేయడం మన కనీస బాధ్యతగా తీసుకోవాలి.



# రాత్రిపూట నీళ్లతో ఈ పదార్థాన్ని తాగితే మధుమేహం దరిచేరదు..!

మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే, మీరు రక్తంలో చక్కెరను నియంత్రించాలనుకుంటే, తినడం మరియు త్రాగడం గురించి నిరంతరం ఒత్తిడికి గురవుతారు డైట్ మరియు ఎక్సర్‌సైజ్ రెండిరటిపైనా శ్రద్ధ వహించాలి. లవంగం ఆయుర్వేద మూలిక అయిన మధు-మేహంలో రక్తంలో చక్కెర స్థాయి నిరంతరం ఎక్కువగా ఉంటే లవంగం నీటిని నివారణగా ఉపయోగించాలి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం అనేది ఒక తాపజనక వ్యాధి. రాత్రిపూట లవంగం నీరు త్రాగడం వల్ల మధుమేహం కారణంగా అధిక శరీర బరువు తగ్గుతుంది, ఈ సందర్భంలో, లవంగం నీటిని రాత్రిపూట త్రాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది మరియు కొవ్వు వేగంగా కరిగిపోతుంది. దీనివల్ల బరువు తగ్గడంతోపాటు మధుమేహం అదుపులో ఉంటుంది. లవంగాలలో యాంటీ బాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి.డయాబెటిక్ పేషెంట్లలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది, దీని వలన వారు చాలా త్వరగా జబ్బు పడటం మొదలు పెడతారు లవంగం నీరు తాగడం వల్ల సహజంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతిరోజూ రాత్రిపూట లవంగం నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఇది కడుపు ఉబ్బరం, మలబద్ధకం, హైపర్‌యాసిడిటీ వంటి సమస్యలను పరిష్కరిస్తుంది. డయాబెటిక్ పేషెంట్లలో ఈ జీర్ణ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి.

# నిద్రపోతున్నప్పుడు కాళ్లలో నరాలు లాగుతున్నాయా?



శరీరంలో సోడియం, పొటాషియం లేదా కాల్షియం లోపం, హిమోగ్లోబిన్ లేదా శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడినప్పుడు అనారోగ్య సిరలు ఏర్పడతాయి. దీన్ని ఎలా పరిష్కరించాలో ఇక్కడ ఉంది. కాళ్లను సున్నితంగా సాగదీసి మడవండి: నిద్రపోతున్నప్పుడు హఠాత్తుగా కాళ్లలోని నరాలు బిగుతుగా మారితే ప్రభావితమైన కాళ్లను మెల్లగా చాచి మడవండి. ఇలా చేయడం వల్ల మీ కాళ్లలోని నరాలు రిలాక్స్ అవుతాయి మరియు నొప్పి తగ్గుతుంది. వేడి లేదా చల్లటి మసాజ్: రాత్రి సమయంలో కాళ్లు లాగినప్పుడు నొప్పిగా ఉంటుంది. అప్పుడు, ప్రభావిత ప్రాంతాలను వేడి లేదా ఐస్ ప్యాక్‌లతో మసాజ్ చేయండి. ఇది వాపు మరియు నొప్పిని తగ్గిస్తుంది. దీని కోసం మీరు వేడి నీటి సంచిని ఉపయోగించవచ్చు.వ్యాయామం: రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకోకండి, కాసేప్న నడవడం లేదా మీ కాళ్లను సాగదీయడం లేదా మడతపెట్టడం ద్వారా వ్యాయామం చేయండి. ఇది రాత్రిపూట మీ నరాలకు విశ్రాంతినిస్తుంది మరియు మీకు ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. నీరు: సాధారణంగా శరీరంలో నీటి కొరత ఉన్నప్పుడు వెరికోస్ వెయిన్స్ వస్తాయి. కాబట్టి, నిద్రపోయే ముందు పుష్కలంగా నీరు త్రాగాలి. దాహంతో నిద్ర పోకండి. వారానికోసారి మంచినీళ్లు తాగడం వల్ల కూడా మేలు జరుగుతుంది.ఎలివేట్: నిద్రపోతున్నప్పుడు వీలైనంత సూటిగా పడుకోవద్దు. ఇది కాలులోని నరాలను లాగుతుంది. కాబట్టి, మీ కాళ్లను కొంచెం ఎత్తులో ఉంచడం వల్ల నరాలు విశ్రాంతి పొందుతాయి

# గర్భిణీలు తప్పకుండా

## తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు

మామూలుగా స్త్రీలు గర్భిణిగా ఉన్నప్పుడు ఎన్నో రకాల జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతూ ఉంటారు. కొన్ని రకాల ఆహార పదార్థాలు కచ్చితంగా తీసుకోవాలని మరికొన్ని తీసుకోకూడదని చెబుతూ ఉంటారు. మరి గర్భిణీ స్త్రీలు తప్పకుండా తినాల్సిన ఆహార పదార్థాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. గర్భధారణ సమయంలో స్త్రీల శరీరానికి జింక్ ఎంతో అవసరమైన ఖనిజాలలో ఒకటి. జింక్ తల్లి, పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యానికి చాలా చాలా అవసరం. ఇవి శిశువు శారీరక ఎదుగుదలకు, మెదడు ఆరోగ్యానికి ఎంతో అవసరం. గర్భధారణ సమయంలో రోజుకు జింక్ ను 12 మి.గ్రా తీసుకోవాలట. రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, నరాల పనితీరు, జీవక్రియ రేటును పెంచడానికి జింక్ ఎక్కువగా ఉండే ఆహారాలను తినాలని చెబుతున్నారు. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి, జీవక్రియకు జింక్ అవసరం. జింక్ మహిళల్లో హార్మోన్ల ఉత్పత్తి, సెల్యులార్ పెరుగుదల అవసరాలకు కూడా సహాయపడుతుందట. చిక్కుళ్లు జింక్ కు మంచి మూలం. వేరుశెనగ, కాయ ధాన్యాలు, బీన్స్ మొదలైన వాటిలో గర్భిణులకు రోజుకు సరిపడా జింక్ ఉంటుంది. కాబట్టి వీటిని గర్భిణులు ఖచ్చితంగా డైట్ లో చేర్చుకోవాలని చెబుతున్నారు. అలాగే బాదం జీడిపప్పు వంటివి కూడా ఆహారంలో తప్పకుండా చేర్చుకోవాలని చెబుతున్నారు. ఇవి కూడా మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. అలాగే మీ బిడ్డ ఎదుగుదలకు సహాయపడతాయి. పొద్దుతిరుగుడు విత్తనాలు కూడా గర్భిణులకు ప్రయోజనకరంగా ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. వీటిని కూడా గర్భిణులు తమ ఆహారంలో చేర్చొచ్చు. ఇవి తల్లీ, బిడ్డను ఆరోగ్యంగా ఉంచుతాయని చెబుతున్నారు. గర్భిణులు రోజుకు ఒక గుడ్డైనా ఖచ్చితంగా తినాలి. గుడ్లు పోషకాల భాండాగారం. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ లు ఉంటాయి. గుడ్లలో కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఇనుము కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పెద్ద గుడ్డులో 5 శాతం జింక్ ఉంటుంది. గర్భిణులు ఖచ్చితంగా తీసుకోవాల్సిన వాటిలో పాలు, పాల ఉత్పత్తులు కూడా ఉన్నాయి. జింక్ ఎక్కువగా ఉండే ఈ ఆహారాలను మీ ఆహారంలో చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందట. అలాగే స్త్రీలు తప్పకుండా తినాల్సిన ఆహార పదార్థాలలో చికెన్ అలాగే బంగాళదుంప లు కూడా ఒక్కటి. వీటిలో జింకు పుష్కలంగా ఉంటుంది.



# అధిక ప్రోటీన్ కోసం తప్పకుండా తినండి.!



శరీరాన్ని ఆరోగ్యంగా మరియు చురుకుగా ఉంచడానికి, ఇతర పోషకాలతో పాటు ప్రోటీన్ కూడా అవసరం. దీని లోపం వల్ల అలసట, బలహీనత, జుట్టు రాలడం, రోగనిరోధక శక్తి బలహీనపడటం, విపరీతమైన ఆకలి, చర్మం పొడిబారడం మొదలైన లక్షణాలు శరీరంలో ఎప్పటికప్పుడు కనిపించడం ప్రారంభిస్తాయి. శాకాహారులు ప్రొటీన్ లోపంతో బాధపడే అవకాశం ఉంది. ఎందుకంటే మాంసాహారులు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరుగా పరిగణించబడతారు. అటువంటి పరిస్థితిలో, శాఖాహారులు వారి ఆహారంలో చీజ్ మరియు టోఫును చేర్చుకోవడం మంచిది. తోఫులో పోషకాలు: 100 గ్రాముల టోఫులో దాదాపు ఎనిమిది గ్రాముల ప్రొటీన్లు ఉంటాయని, అలాగే 100 గ్రాముల టోఫులో 65 కేలరీలు మాత్రమే ఉంటాయని డాక్టర్ అమిత్ కుమార్ చెప్పారు. టోఫులో ఉండే సూక్ష్మపోషకాల గురించి మాట్లాడితే, 100 గ్రాముల టోఫులో 7ఎస్త్ర సోడియం, 121 ఎస్త్ర పొటాషియం మరియు 0.3 గ్రా ఫైబర్ ఉన్నాయి. దీనితో పాటు, ఇందులో 35 శాతం కాల్షియం, 30 శాతం ఐరన్ మరియు 7 శాతం మెగ్నీషియం కూడా ఉన్నాయి. టోఫు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు- టోఫుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెకు మేలు జరుగుతుందని, ఇది ధమనులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో టోఫు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది, ఇందులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి.టోఫు తీసుకోవడం కూడా బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇందులోని తక్కువ క్యాలరీ కంటెంట్ మరియు అధిక ప్రొటీన్ బరువు తగ్గడానికి ఆదర్శవంతమైన ఎంపిక.ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో టోఫు సహాయపడుతుంది, ఇది బోలు ఎముకల వ్యాధి వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. టోఫు యొక్క ఇతర ప్రయోజనాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం మరియు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియ ప్రక్రియను సులభతరం చేస్తుంది, అయితే ఇందులోని పోషకాలు మెదడు పనితీరును ఉత్తేజపరిచేందుకు సహాయపడతాయి.

# పళ్ళు తోముకునే ముందు నీరు త్రాగడం ఆరోగ్యమేనా!



సాధారణంగా మనమందరం ఉదయాన్నే ఇంటి పని ముగించుకుని, బ్రష్ చేసి, అల్పాహారం తీసుకున్న తర్వాత నిద్రలేస్తాము.కానీ కొందరు మాత్రం ఉదయం లేవగానే ఒకటి రెండు గ్లాసుల నీళ్లు తాగుతుంటారు. కాబట్టి మీరు పళ్ళు తోమకుండా నీరు త్రాగితే ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? రోజూ బ్రష్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. పళ్లు తోముకోవడం వల్ల మన నోరు శుభ్రంగా ఉంటుంది. ఉదయాన్నే కాదు, రాత్రి పడుకునే ముందు కూడా బ్రష్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే రోజుకు రెండు సార్లు పళ్ళు తోముకోవడం వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు. కానీ మనలో చాలామంది పళ్ళు తోముకునే ముందు. అంటే ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం. ఇది చాలా మంచి పద్ధతి అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. పళ్లు తోముకునే ముందు ఒక గ్లాసు నీరు తాగడం వల్ల మీ శరీరంపై సానుకూల ప్రభావం చూపుతుంది.చాలా మంది ఉదయాన్నే ఇంటి పనులు ముగించుకుని పళ్లు తోముకుని టీ, కాఫీలు తాగుతూ ఉంటారు. చాలా మంది రోజువారీ జీవితం ఇలాగే ఉంటుంది. కానీ కొందరు మాత్రం పళ్లు తోముకునే ముందు టీ లేదా కాఫీ తాగి రోజును ప్రారంభిస్తారు. కానీ అది మీ ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలు తాగి పళ్లు తోమకుండా తింటే దంతాల ఎనామిల్ చెడిపోతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఏ కారణం చేతనైనా పళ్ళు తోమకుండా కాఫీ, టీలతో కూడిన ఆహారం తీసుకోకండి. కానీ మీరు ఒక గ్లాసు లేదా రెండు గ్లాసుల నీరు మాత్రమే త్రాగవచ్చు. దీని వల్ల మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. ఉదయాన్నే పళ్లు తోముకునే ముందు ఎలాంటి ఆహారం లేదా పానీయాలు తీసుకోకూడదనేది నిజం. కానీ పళ్లు తోముకునే ముందు నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల మీకు ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఇప్పుడు చూద్దాం.ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. పళ్ళు తోముకునే ముందు నీళు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయని మీకు తెలుసా? నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా, ఈ అభ్యాసం కొన్ని రకాల ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తుందని చెప్పబడిరది. ఉదయం పళ్లు తోముకునే ముందు నీళ్లు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. దీంతో మీ చర్మం మెరుస్తుంది. కాబట్టి పళ్లు తోముకునే ముందు నీళ్లు ఎక్కువగా తాగవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మందికి మలబద్ధకం, ఊబకాయం, మలబద్ధకం, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయి. అయితే పొద్దున్నే పళ్లు తోముకునే ముందు వేడినీళ్లు తాగితే ఎన్నో లాభాలున్నాయి. ఇది మీ నోటిని శుభ్రంగా ఉంచుతుంది.పళ్లు తోమకుండా నీళ్లు తాగితే నోటిలోకి బ్యాక్టీరియా వచ్చే అవకాశం ఉండదు. మరియు బ్యాక్టీరియా మీ దంతాల మీద నిర్మించదు. ఈ అభ్యాసం దంత క్షయం నుండి మిమ్మల్ని కాపాడుతుంది.కొందరికి నోటి దుర్వాసన ఉంటుంది. అలాంటి వారు నలుగురి మధ్య మాట్లాడేందుకు కూడా సిగ్గుపడతారు. ఈ రకమైన నోటి దుర్వాసన సమస్యతో బాధపడేవారికి పళ్ళు తోముకునే ముందు నీరు త్రాగడం మంచిది. ఇది నోటి దుర్వాసనను చాలా వరకు తగ్గిస్తుంది. కొందరికి నోరు ఎప్పుడూ పొడిబారుతుంది. ఎందుకంటే నోటిలో లాలాజలం స్రవించదు. కానీ నోరు పొడిబారడం వల్ల నోటి దుర్వాసన వస్తుంది. ఈ సమస్య ఉన్నవారు ఉదయాన్నే నిద్రలేచి పళ్లు తోముకోకుండా ఒక గ్లాసు వేడినీళ్లు తాగితే నోటి దుర్వాసన పూర్తిగా పోతుంది. కొన్ని అలవాట్లు ఆసుపత్రికి వెళ్లకుండా నిరోధించడంలో సహాయపడతాయి. కాబట్టి ఉదయం పళ్లు తోముకునే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగండి. అలాగే వాకింగ్, జాగింగ్, వ్యాయామం, యోగా వంటివి చేయాలి. ఈ పద్ధతులు మీ శరీరాన్ని ఫిట్‌గా, ఆరోగ్యంగా మరియు చురుకుగా ఉంచడంలో సహాయపడతాయి. పళ్లు తోమకుండా నీళ్లు తాగాలని అనిపించకపోతే ముందుగా ఆయిల్ పుల్లింగ్ చేసి తర్వాత నీళ్లు తాగండి. ఈ ఆయిల్ పుల్లింగ్ దంతాల సున్నితత్వం నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే నోటిలోని చెడు బ్యాక్టీరియా పూర్తిగా తొలగిపోయి నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇది మీ దంతాల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను మీ నోటిలో వేసి మీ దంతాల మీద రుద్దండి. అయితే వెంటనే ఉమ్మి వేయకూడదు.

# కనిష్ఠానికి పడిపోయిన రూపాయి విలువ



జీవితకాల అమెరికా డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవితకాల కనిష్ఠ స్థాయికి దిగజారింది. దేశీయ మార్కెట్లలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం తగ్గిపోవడం, మరోవైపు మార్కెట్లు స్తబ్దుగా ఉండడం రూపీ విలువపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇవాళ ప్రారంభ ట్రేడిరగ్‌లో అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5 పైసలు మేర క్షీణించింది. దీంతో జీవితకాల కనిష్ఠ స్థాయి 84.37కి పతనమైంది. ఫారెక్స్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి ఈ రోజు లాభంతో 84.32 వద్ద ప్రారంభమైంది. అయితే ఆ తర్వాత 5 పైసలు పడిపోయి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. కాగా గత ట్రేడిరగ్ సెషన్ గురువారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి 1 పైసా మేర క్షీణించిన విషయం తెలిసిందే.వడ్డీరేట్లను తగ్గిస్తూ ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకున్న నిర్ణయంతో గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో పరిస్థితులు మారాయని ఫారెక్స్ ట్రెడర్స్ చెబుతున్నారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా గెలవడంతో పన్నులు, వాణిజ్య విధానాలు గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లను ప్రభావితం చేస్తాయేమోననే ఆందోళనలు నెలకొన్నాయని, అందుకే రూపాయి ఒడిదొడుకులకు లోనవుతోందని, తిరిగి పతన బాట పట్టిందని నిపుణులు చెబుతున్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఇటీవల ద్రవ్య విధాన ప్రకటనలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 0.25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 4.5 శాతానికి పడిపోయింది. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయంపై మార్కెట్ దృష్టి ఉంటుందని సీఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ పబరి అన్నారు. ద్రవ్యోల్బణం, ఉపాధిలో సమతుల్య నష్టాలను గుర్తించి యూఎస్ ఫెడ్ తటస్థ నుంచి వడ్డీ రేటును తగ్గించిందని, ఆర్బీఐ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలన్నారు.

## ఎస్‌బిఐ ఫలితాలు ఆకర్షణీయం




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28 శాతం వృద్ధితో రూ.18,331 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ.15,500 కోట్ల లాభాలు ప్రకటించే అవకాశం ఉందని వచ్చిన అంచనాలకు.. మించి మెరుగైన ఫలితాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14,330 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ2లో రూ.39,500 కోట్ల ఎస్‌బిఐ ప్రకటించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ స్థూల రుణాలు 15 శాతం పెరిగి రూ.39.2 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ.51.17 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ2లో వ్యక్తిగత రుణాలు 13.66 శాతం పెరిగి రూ.7,64,141 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ డిపాజిట్లు 4.24 శాతం వృద్ధితో రూ.19,65,899 కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.13 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికం ముగింపు నాటికి 2.55 శాతం ఎన్‌పిఎలు నమోదయ్యాయి. ఇదే సమయంలో 0.57 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతానికి తగ్గాయి. పారు బకాయిల కోసం రూ.4,506 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రుణాల్లో 14-16 శాతం వృద్ధి ఉండొచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. అయితే డిపాజిట్లలో మాత్రం 10-11 శాతం పెరుగుదల ఉండొచ్చని.. ఇంతక్రితం ఈ అంచనా 12-13 శాతంగా ఉందన్నారు. కార్పొరేట్ల రుణాల్లో తగ్గుదల ఉండొచ్చని శెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌సెక్యూర్డ్ రుణాల్లోనూ మందగింపు చోటు చేసుకోవచ్చన్నారు.




## ఎల్‌ఐసికి రూ.7621 లాభాలు

దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.7,621 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.7,925 కోట్ల లాభాలు నమోదు చేసింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ2 లాభాల్లో 4 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర ప్రీమియం ఆదాయం మాత్రం 11 శాతం పెరిగి రూ.1.19 లక్షల కోట్లకు ఎగిసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1.07 లక్షల కోట్ల ప్రీమియం ఆదాయం చోటు చేసుకుంది. గడిచిన క్యూ2లో పెట్టుబడులపై ఆదాయం 16 శాతం పెరిగి రూ.1.08 లక్షల కోట్లుగా ఉంది. ఇది గతేడాది క్యూ2లో రూ.93,942 కోట్లుగా నమోదయ్యింది. క్రితం సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ తొలి ఏడాది ప్రీమియం ఆదాయం 12 శాతం పెరిగి రూ.11,201 కోట్లకు చేరగా.. గతేడాది ఇదే కాలంలో రూ.9,988 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో మొత్తంగా 91.70 లక్షల వ్యక్తిగత పాలసీలను విక్రయించింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ఎల్‌ఐసి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) ఆస్తులు 17 శాతం వృద్ధితో రూ.55.39 లక్షల కోట్లకు చేరింది.

## పదేళ్లలో రూ.1000 లక్షల కోట్లకు ఎన్ఎస్ఈ కంపెనీల విలువ




భారత ఆర్థిక వ్యవస్థ జోరుతో వచ్చే 10 ఏళ్లలో ఎన్‌ఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ ప్రస్తుతమున్న 5.5 ట్రిలియన్ డాలర్ల (దాదాపు రూ.460 లక్షల కోట్ల) నుంచి 12-13 ట్రిలియన్ డాలర్ల (రూ.1000- 1100 లక్షల కోట్ల)కు చేరుతుందని ఎన్‌ఎస్‌ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీరామ్ కృష్ణన్ శ్రీరామ్ తెలిపారు. 5.5 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను చేరుకునేందుకు, ఎన్‌ఎస్‌ఈకి 30 ఏళ్ల సమయం పట్టింది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఈలో 3,100 నమోదిత సంస్థలు ఉన్నాయి. మరో 3000 సంస్థలను జతచేసుకుంటే మొత్తం మార్కెట్ విలువను 12- 13 ట్రిలియన్ డాలర్లను చేరుకోవచ్చని కృష్ణన్ వివరించారు. 'ఇంకా నమోదుకాని యూనికార్న్ సంస్థలు 100కి పైగానే ఉంటాయి. ఇవి ఎక్స్ఛేంజీల్లో నమోదైతే, ఆ మేరకు మార్కెట్ విలువ పెరుగుతుంద'ని ఆయన తెలిపారు. ఎన్‌ఎస్‌ఈ పబ్లిక్ ఇష్యూపై స్పందిస్తూ ఇప్పటివరకు సెబీ నుంచి తమకు అనుమతులు రాలేదని వెల్లడిరచారు. కమొడిటీ విభాగంలో కొత్త కాంట్రాక్టులు: కమొడిటీస్ విభాగాన్ని బలోపేతం చేసుకునేందుకు, కొన్ని నెలల్లో ఈ విభాగంలో మరిన్ని కాంట్రాక్టులు తీసుకొచ్చే యోచనలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్‌ఎస్‌ఈ) ఉంది. వ్యవసాయేతర (నాన్ అగ్రి) కమొడిటీల్లో కొత్త కాంట్రాక్టులు తేవడంపై దృష్టి పెడుతున్నామని శ్రీరామ్ కృష్ణన్ తెలిపారు. సెబీ ఆమోదించిన వివిధ కమొడిటీల నుంచి, వీటిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. నగదు రూపేణా సెటిల్ చేసే కాంట్రాక్టులు తీసుకు రావాలనే అభిప్రాయం విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్ల నుంచి వచ్చినట్లు వెల్లడిరచారు. ముడి చమురు, సహజ వాయువు లాంటి కీలక ఉత్పత్తుల విషయంలో ఎన్ఎస్ఈ కమొడిటీస్ ప్లాట్‌ఫామ్ బలమైన ముద్ర

## టాటా మోటర్స్‌కు అమ్మకాల సెగ..




దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్స్ లాభాలకు బ్రేక్‌పడిరది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,450 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడిరచింది.క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.3,832 కోట్ల లాభంతో పోలిస్తే 9.9 శాతం పడిపోయింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.1,04,444 కోట్ల నుంచి రూ.1,00,534 కోట్లకు పడిపోయినట్లు వెల్లడిరచింది. అమ్మకాలు తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాల్లో క్షీణత కనబరిచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడిరచాయి. నిర్వహణ ఖర్చులు రూ.1,00,649 కోట్ల నుంచి రూ.97,330 కోట్లకు తగ్గాయి. జేఎల్‌ఆర్ ఆదాయం 5.6 శాతం తగ్గి 6.5 బిలియన్ పౌండ్లకు పడిపోయింది. గత త్రైమాసికంలో సంస్థ ప్యాసింజర్ వాహన విక్రయాలు 6.1 శాతం తగ్గి 1,30,500కు పడిపోయాయి. కమర్షియల్ వాహన అమ్మకాలు కూడా ఏడాది ప్రాతిపదికన 19.6 శాతం తగ్గి 79,800కి తగ్గాయి. ఐటీ సేవల సంస్థ విప్రోలో 1.6 శాతం వాటాను కొనుగోలు చేసింది ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ప్రేమ్‌జీ. పూర్తిగా బ్లాక్‌డీల్‌లో జరిగిన ఈ ఒప్పందం విలువ రూ.4,757 కోట్లు. షేరుకు రూ.560 చొప్పున 8,49,54,128 షేర్లను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసింది. దీంతో విప్రోలో అజీం ప్రేమ్‌జీకి చెందిన ప్రేమ్‌జీ ట్రేడర్ 4.49 కోట్ల షేర్లను కొనుగోలు చేసినట్లు అయింది.

## అమెరికాలో వడ్డీరేట్ల కోత భారతీయ మార్కెట్లపై ఎలాంటి ప్రభావం



అమెరికా ఫెడరల్ రిజర్వ్ గురువారం వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించింది. 2024లో వడ్డీ రేట్లు తగ్గించడం ఇది రెండోసారి. ద్రవ్యోల్బణం ఇప్పుడు నియంత్రణలోకి వస్తుందని ఫెడ్ అభిప్రాయపడిరది.డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై 48 గంటలు కూడా గడవని తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ సెంట్రల్ బ్యాంక్ ఎకనామిక్ డేటాపై నిఘా ఉంచుతుందని యుఎస్ ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ చెప్పారు. డిసెంబర్‌లో జరిగే తదుపరి సమావేశంలో, 2024లో వడ్డీ రేట్లలో తుది కోత పెట్టాలా వద్దా అని ఫెడ్ నిర్ణయిస్తుంది. అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గింపు భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందా.. వడ్డీ రేట్ల తగ్గింపు అమెరికా, ఇతర దేశాల వడ్డీ రేట్ల మధ్య వ్యత్యాసాన్ని పెంచవచ్చు. దీని కారణంగా.. కరెన్సీ క్యారీ ట్రేడ్ పరంగా భారతదేశం వంటి దేశాలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చు. యూఎస్ వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే, మధ్యవర్తిత్వానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇతర దేశాలలో కూడా వడ్డీ రేట్ల తగ్గింపు దశ ప్రారంభమయ్యే వరకు ఇది కొనసాగుతుంది. వడ్డీరేట్లను తగ్గించాలన్న ఫెడ్ సంకేతం అమెరికాలో వృద్ధికి ఊతం ఇస్తుంది. ప్రపంచ వృద్ధికి ఇది శుభవార్త కావచ్చు. యూఎస్ డెట్ మార్కెట్లలో తక్కువ రాబడులు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ స్టాక్‌లలో అస్థిరతకు దారితీయవచ్చు. దీంతో విదేశీ ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగే అవకాశం ఉంది. ఇది నిధుల ప్రవాహం కారణంగా కరెన్సీ మార్కెట్లపై కూడా ప్రభావం చూపవచ్చు. ఆర్‌బీఐ చివరిసారిగా మే 2020లో రెపో రేటును 40 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%కి కుదించింది. అప్పుడు కరోనా మహమ్మారి కారణంగా డిమాండ్ తగ్గింది. ఉత్పత్తి కోతలు, ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. అనియంత్రిత ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు ఆర్‌బీఐ రెపో రేటును 2.5 శాతం పెంచి 6.5 శాతానికి చేర్చింది. ద్రవ్యోల్బణం రేటును 4% వద్ద ఉంచాలని సెంట్రల్ బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 2% పైకి లేదా క్రిందికి వెళ్ళే స్వేచ్ఛను కలిగి ఉంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) తదుపరి సమావేశం డిసెంబర్ 4-6 తేదీల్లో జరగనుంది.




## హైదరాబాద్‌లో పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో

హైదరాబాద్ మరోసారి పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోకు వేదికవుతోంది. ఈ నెల 27 నుంచి 29 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ కాంప్లెక్స్‌లో 'పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో- 2024' జరగనుంది. హైదరాబాద్‌లో ఈ ఎగ్జిబిషన్ జరగడం వరుసగా ఇది 16వసారి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పోలో దేశ, విదేశాలకు చెందిన పౌల్ట్రీ పరిశ్రమ కంపెనీలు 400కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయబోతున్నాయి. దీనికి తోడు 35కుపైగా దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరవుతారని, ఏటా ఈ ఎక్స్‌పోను నిర్వహించే ఇండియన్ పౌల్ట్రీ ఎక్విపమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) జాతీయ అధ్యక్షుడు ఉదయ సింగ్ బయాస్ విలేకరులతో చెప్పారు. ఎక్స్‌పో ప్రారంభానికి ముందు రోజు 26న నాలెడ్జ్ డే పేరుతో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కొత్తగా పౌల్ట్రీ పరిశ్రమలోకి ప్రవేశించాలనుకునే ఔత్సాహికులకు పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో చక్కటి వేదిక అన్నారు. మన దేశ జనాభా ఎదుర్కొంటున్న పోషకాహారలేమి సమస్యను అధిగమించేందుకు చౌక గా లభించే కోడి గుడ్లు చక్కటి ప్రత్యామ్నాయమని విలేకరుల సమావేశంలో పాల్గొన్న వెంకటేశ్వర హేచరీస్ ఉన్నతాధికారి కేజీ ఆనంద్ అన్నారు.

11
ఆదివారం
10.11. 2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
SPORTS
క్రీడలు

# రోహిత్ శర్మ ఆస్ట్రేలియాకి వెళ్తాడా?



భారత్-న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరి మ్యాచ్ తర్వాత రోహిత్ శర్మ తన విలేకరుల సమావేశంలో పెద్ద అప్‌డేట్ ఇచ్చాడు. బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో తొలి మ్యాచ్‌కు తాను దూరమయ్యే అవకాశం ఉందని రోహిత్ సూచించాడు. నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియా సిద్ధమైంది. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ శర్మ భారత జట్టుతో కలిసి వెళ్తాడా లేదా అనేది పెద్ద ప్రశ్న. ఇప్పుడు ఈ విషయంపై పెద్ద అప్డేట్ బయటకు వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం.. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ అందుబాటులో ఉండడు. అయితే అతను టీమ్ ఇండియాతో కలిసి వెళ్లనున్నాడు. రాబోయే సిరీస్‌ను దృష్టిలో ఉంచుకుని రోహిత్ కొన్ని రోజుల పాటు ఆస్ట్రేలియాలో ప్రాక్టీస్ చేయాలనుకుంటున్నాడు. ఆ తర్వాత భారత్‌కు తిరిగి రానున్నారు. దీని తర్వాత రెండో మ్యాచ్ కోసం రోహిత్ మళ్లీ ఆస్ట్రేలియాకు వెళ్లనున్నాడని తెలుస్తోంది. నివేదికల ప్రకారం.. భారత జట్టు 2 భాగాలుగా ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. నవంబర్ 10, 11 తేదీల్లో భారత జట్టు టేకాఫ్‌కు సిద్ధమైంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ముగ్గురు ఆటగాళ్లను స్టాండ్‌బైగా ఉంచింది. ఇందులో నవదీప్ సైనీ, ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్ పేర్లు ఉన్నాయి. ఈ ఆటగాళ్లు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్నారు. ఇండియా , ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న 3-మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో పాల్గొంటున్నారు. సిరీస్‌లో తొలి మ్యాచ్ నవంబర్ 22న జరగనుంది. దీని తర్వాత ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్ తో టీమ్ ఇండియా వార్మప్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ గులాబీ బంతితో ఆడనుంది.



# పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ..

ఈసారి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. అదే సమయంలో పాకిస్తాన్ ఇప్పుడు టీమిండియాను తన దేశానికి ఆహ్వానించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తోంది. అయితే భారత జట్టు పాకిస్థాన్‌కు వెళ్లడం చాలా కష్టంగా పరిగణించబడుతుంది. పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ గతంలో టీమ్ఇండియా నిరాకరించింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో హైబ్రిడ్ మోడల్‌ను కూడా చూడవచ్చని కొన్ని మీడియా నివేదికల్లో పేర్కొంది. దీనికి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా అంగీకరించింది. అయితే ఇప్పుడు మళ్లీ పాకిస్థాన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలనే ఆలోచనను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) పూర్తిగా తిరస్కరించింది. భారత క్రికెట్ జట్టును పాకిస్థాన్‌కు రానివ్వకపోతే దుబాయ్ లేదా షార్జాలో తమ మ్యాచ్‌లు ఆడతామని నివేదిక ఇచ్చిన తర్వాత ఇది జరిగింది. "ఏ హైబ్రిడ్ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవడం లేదు" అని పిసిబి మూలం క్రికెట్ పాకిస్తాన్‌కి తెలిపింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఈసారి 8 జట్లు పాల్గొంటున్నాయి. ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లకు మూడు వేదికలను నిర్ణయించారు. ఇందులో కరాచీ, లాహోర్, రావల్పిండి ఉన్నాయి. టోర్నమెంట్ ఫిబ్రవరి 19, 2025 నుండి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 19న ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఎనిమిది జట్ల టోర్నమెంట్ కోసం పిసిబి సన్నాహాలను అంచనా వేయడానికి ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఐసిసి ప్రతినిధి బృందం నవంబర్ 10 నుండి 12 వరకు లాహోర్‌ను సందర్శించే అవకాశం ఉంది. ఈవెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న అదే నివేదికలో సూచించబడిరది. మరి దీనిపై ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# సంజు ఇన్నింగ్స్‌కు హ్యాట్సాఫ్..



వరుసగా రెండు టీ20ల్లో సెంచరీ సాధించిన తొలి భారత బ్యాటర్‌గా సంజూశాంసన్ నిలిచాడు. తాజాగా దక్షిణాఫ్రికాపై కేవలం 50 బంతుల్లోనే 107 పరుగులు చేశాడు. భారత్ చేతిలో 61 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఓటమి పాల్కొంది. ఈ మ్యాచ్‌లో ఫలితం తీవ్ర నిరాశకు గురిచేసిందని.. తమ ప్రణాళికలను సరిగ్గా అమలుచేయలేకపోయినట్లు దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్ స్పందించాడు. సంజూ శాంసన్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. భారత బ్యాటర్‌ను అభినందించేందుకు తానేమీ మొహమాట పడటం లేదని వ్యాఖ్యానించాడు. "సంజూశాంసన్ ఆట చాలా బాగుంది. మా బౌలర్లను తీవ్ర ఒత్తిడికి గురిచేశాడు. అతడిని అడ్డుకొనే క్రమంలో మా ప్రణాళికలు గతితప్పాయి. వచ్చే మ్యాచుల్లో కొత్త ప్లాన్స్‌తో వస్తాం. ఓవైపు క్రీజ్‌లో పాతుకుపోయి దూకుడుగా ఆడుతుంటే ఆపడం చాలా కష్టం. సంజు ఇన్నింగ్స్‌ను మనమంతా అభినందించాలి. మ్యాచ్‌కు ముందు ప్రణాళికలను ఎలా అమలుచేయాలనే దానిపై తీవ్రంగా చర్చించాం. ఎవరు డెత్ ఓవర్లను వేయాలనేది ఆలోచించుకున్నాం. సంజూశాంసన్ భారీ హిట్టింగ్‌తో మిడిల్ ఓవర్లలో మేం అనుకున్న ఫలితాన్ని అందుకోలేకపోయాం. కానీ, చివరి నాలుగు ఓవర్లలో కోయిట్జీ, యాన్‌సెన్ అద్భుతంగా బౌలింగ్ చేసి భారత్‌ను అడ్డుకోగలిగారు. మేం టాస్ గురించి పెద్దగా ఆలోచించడం లేదు. తొలుత బ్యాటింగ్ కాకుండా బౌలింగ్ తీసుకోవడంపై చాలామంది వ్యాఖ్యలు చేసి ఉండొచ్చు. అయితే, రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కొత్త బంతితో అదనంగా బౌన్స్ వచ్చింది. బంతి పాతబడితే మాత్రం భారీ షాట్లు కొట్టడం మరింత సులువు. కానీ, లక్ష్య ఛేదనలో మాకు సరైన ఆరంభం దక్కలేదు. అక్కడే మ్యాచ్‌లో వెనకబడిపోయాం. బౌలింగ్ పరంగా ఏ ఇబ్బంది లేదు. బ్యాటింగ్‌లోనే మేం చాలా మెరుగుకావాల్సి ఉంది. తప్పకుండా రెండో మ్యాచ్‌లోను పుంజుకుంటామని భావిస్తున్నా" అని మార్‌క్రమ్ వెల్లడిరచాడు. ఆదివారం రెండో టీ20 మ్యాచ్ జరగనుంది.



# రాజస్థాన్‌కు ఆధిక్యం

హైదరాబాద్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ గ్రూపు-బి మ్యాచ్‌లో రాజస్థాన్ పైచేయి సాధించింది. హైదరాబాద్‌పై 15 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది. ఓవర్‌నైట్ స్కోరు 117/1తో శుక్రవారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన రాజస్థాన్ 108.2 ఓవర్లలో 425 పరుగులకు ఆలౌట్కైంది. మహిపాల్ లోమ్రార్ (111బీ 150 బంతుల్లో 12ఐ4, 5ఐ6), శుభమ్ గర్వాల్ (108బీ 107 బంతుల్లో 8ఐ4, 9ఐ6) సెంచరీలతో కదంతొక్కి రాజస్థాన్‌కు ఆధిక్యం అందించారు. హైదరాబాద్ బౌలర్లలో సి.వి.మిలింద్ (2/73), తనయ్ త్యాగరాజన్ (3/104), రోహిత్ రాయుడు (2/65) రాణించారు. అనంతరం మూడో రోజు ఆట ముగిసే సమయానికి హైదరాబాద్ రెండో ఇన్నింగ్స్‌లో 7 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 36 పరుగులు సాధించింది. ఓపెనర్లు తన్మయ్ అగర్వాల్ (8 బ్యాటింగ్), అభిరత్‌రెడ్డి (28 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 410 పరుగులకు ఆలౌట్కైంది.



# ముంబై టెస్టుకు స్పిన్ పిచ్ ఎందుకు?

న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా ఘోర పరాజయంపై బీసీసీఐకి, కోచ్ గంభీర్, కెప్టెన్ రోహిత్, సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్‌కు మధ్య హాట్‌హాట్ చర్చ జరిగింది. ఈ సిరీస్ వైఫల్యంపై బోర్డు ఆరు గంటల పాటు రివ్యూ చేసింది. ముంబైలో జరిగిన మూడో టెస్టుకు స్పిన్ పిచ్‌ను ఎంపిక చేయడం, వైస్ కెప్టెన్ బుమ్రాకు రెస్ట్ ఇవ్వడం, గంభీర్ కోచింగ్ శైలిపై ఇందులో సమగ్రంగా చర్చించారు. బోర్డు ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, సెక్రటరీ జై షా ఈ సమావేశానికి హాజరు కాగా, గౌతీ ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. సిరీస్ సందర్భంగా టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న కొన్ని నిర్ణయాలపై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ద్రవిడ్‌తో పోలిస్తే గౌతీ కోచింగ్ స్టైల్ భిన్నంగా ఉండటం, దానికి టీమ్ ఎలా అలవాటు పడుతుందనే అంశంపై కూడా చర్చ జరిగింది. 'ఆసీస్ టూర్ నేపథ్యంలో ఈ రివ్యూ చాలా హాట్‌గా నడిచింది. టీమ్‌ను ట్రాక్‌లోకి తెచ్చేందుకు గంభీర్, రోహిత్, అగార్కర్ నిర్ణయాలు ఎలా ఉండబోతున్నాయనే దానిపై ఆసక్తికర చర్చ జరిగింది' అని బోర్డు సీనియర్ మెంబర్ ఒకరు వెల్లడిరచారు. మూడో టెస్టుకు స్పిన్ పిచ్‌ను ఎన్నుకోవడం, అదే మ్యాచ్‌లో బుమ్రాకు రెస్ట్ ఇవ్వడంపై బీసీసీఐ పెద్దలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే బుమ్రాకు రెస్ట్ ఇచ్చామని కోచ్, కెప్టెన్, చీఫ్ సెలెక్టర్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ పరాజయం నుంచి కోలుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇవ్వాలని ఈ ముగ్గుర్ని బోర్డు కోరినట్లు తెలుస్తోంది. గౌతీ కోచింగ్ స్టైల్‌పై బోర్డుపెద్దలు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఇక రంజీల్లో 10 మ్యాచ్‌లే ఆడిన నితీశ్ రెడ్డి, పేసర్ హర్షిత్ రాణాను టెస్టు టీమ్‌లోకి తీసుకోవడంపై ఏకాభిప్రాయం కుదరలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# ఆ రెండు వికెట్లే అత్యంత కీలకం..



దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. డర్బన్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. సంజూశాంసన్ సెంచరీతో కదం తొక్కాడు. బౌలర్లు సమయోచితంగా రాణించి జట్టును గెలిపించారు. భారీ లక్ష్యం ఉంచినప్పటికీ.. సఫారీ జట్టులో అత్యంత డేంజరస్ బ్యాటర్లు క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌కు త్వరగా అడ్డుకట్ట వేయడంతో టీమ్ఇండియా విజయం సులువైంది. ఇదే అభిప్రాయాన్ని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వెల్లడిరచాడు. సంజూశాంసన్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. "డర్బన్‌లో మరోసారి విజయం సాధించడం ఆనందంగా ఉంది. టీ20ల్లో మేం ఆడే బ్రాండ్ క్రికెట్‌లో ఎలాంటి మార్పు చేయలేదు. అదే దూకుడు కొనసాగించాం. గత మూడు, నాలుగు సిరీసుల నుంచీ ఇదే పంథాలో పయనిస్తున్నాం. సంజూశాంసన్ వరుసగా సెంచరీలు సాధించడం బాగుంది. అతడు పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కింది. 90ల్లో ఉన్నా సరే బౌండరీలు కొట్టేందుకు ఏమాత్రం వెనుకాడడు. జట్టే ప్రధానమని భావించే క్రికెటర్. మా బౌలర్లు కీలక సమయంలో అదరగొట్టారు. అత్యంత డేంజరస్ బ్యాటర్లు హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌ను త్వరగా ఔట్ చేయగలిగాం. వరుణ్ చక్రవర్తి తన మాయాజాలం ప్రదర్శించాడు. స్పిన్నర్లతో బౌలింగ్ చేయించడం వల్ల వికెట్లు దక్కాయి. టాస్ సమయంలోనే మా కుర్రాళ్లకు స్పష్టంగా చెప్పా. ఎలాంటి పరిస్థితుల్లోనూ పట్టుదల వదలొద్దని.. దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాలని సూచించా. మా ఆటగాళ్లు నా పనిని తేలిక చేశారు. ఆటను ఆస్వాదిస్తూ ఉండటం వల్ల విజయాలు సాధించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయి. బ్యాటింగ్ చేసేటప్పుడు కొన్నిసార్లు త్వరగా వికెట్లు కోల్పోయినా.. బౌలర్లు ఆదుకోవాల్సి ఉంటుంది. ప్రత్యర్థిని కట్టడి చేయాలి. టీ20ల్లో ఏదైనా సాధ్యమే. 17 ఓవర్లకే 200 స్కోరు చేసిన సందర్భాలూ ఉన్నాయి. అలాగని ప్రతిసారీ రాబట్టడం కష్టమే. అలాంటప్పుడూ నిర్భయంగా ఆడమనే చెబుతా" అని సూర్య వెల్లడిరచాడు.

# కొత్త కోచ్‌ను అనౌన్స్ చేసిన నీరజ్ చోప్రా



ఒలంపిక్స్‌లో రెండు సార్లు మెడల్స్ గెలిచిన నీరజ్ చోప్రా జావెలిన్ లెజెండ్ జాన్ జెలెజ్నీని కోచ్‌గా నియమించుకున్నట్లు శనివారం అనౌన్స్ చేశాడు. మూడు సార్లు ఒలంపిక్, వరల్డ్ ఛాంపియన్, వరల్డ్ రికార్డ్ హెూల్డర్ జాన్ జెలెన్జీ నీరజ్ చోప్రాకు తొలి నుంచి స్ఫూర్తిగా ఉన్నారు. ఆయనే ఇప్పుడు నీరజ్ చోప్రాకు కోచ్‌గా కొత్త పాత్ర పోషించనున్నారు. ఈ సందర్భంగా నీరజ్ చోప్రా స్పందిస్తూ.. 'జాన్ టెక్నిక్, ఖచ్చితత్వాన్ని వీడియోల్లో చూస్తూ పెరిగాను. ఈ ఆటలో చాలా యేళ్లు ది బెస్ట్‌గా ఆయన కొనసాగారు. ఆయనతో కలిసి ప్రయాణం చేయనుండటం ఎంతో అమూల్యమైన విషయం. మా ఇద్దరి విసిరే విధానం దగ్గరగా ఉంటుంది. నా జీవితంలో నెక్ట్స్ లెవల్‌కి వెళ్తున్న సమయంలో ఆయన నాతో ఉండటం గౌరవంగా భావిస్తాను..' అన్నాడు. జెలెజ్నీ గైడెన్స్‌లో తన టెక్నికల్ నైపుణ్యాన్ని మరింతగా పెంచుకుంటానని నీరజ్ అన్నాడు.

విశ్వ వారధి తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్

## రుక్మిణి వసంత్.. మళ్ళీ అదే ఫలితం !

మొన్నటి ఏడాది సప్తసాగరాలు దాటి సైడ్ ఏబిలో హీరోయిన్ రుక్మిణి వసంత్ కి మన ప్రేక్షకులు బాగానే కనెక్ట్ అయ్యారు. సినిమా గొప్ప విజయం సాధించకపోయినా అందులో తన హెూమ్లీ లుక్స్ తో పాటు క్యూట్ నటన ఆడియన్స్ కి నచ్చింది. అందుకే తను నటించే చిత్రాల మీద సహజంగానే ఆసక్తి కలిగింది. అయితే సరైన కథల ఎంపిక, ప్లానింగ్ లేకపోతే చేదు ఫలితాలు తప్పవని అమ్మడికి క్రమంగా అర్థమవుతోంది. ప్రశాంత్ నీల్ కథతో రూపొంది ఇటీవలే విడుదలైన 'బఘీరా' కన్నడలో ఓ మోస్తరుగా ఆడిరది తప్ప మిగిలిన భాషల్లో దారుణంగా బోల్తా కొట్టింది. అసలు ట్రాజెడీ అది కాదు. సినిమాలో తన పాత్రను ఫస్ట్ హాఫ్ ప్రేమకథకు పరిమితం చేసి రెండో సగంలో మొక్కుబడిగా చూపించి క్లైమాక్స్ లో విలన్ చేతిలో చంపించేశారు. దీంతో ఎలాంటి ప్రభావం లేకుండా క్యారెక్టర్ చప్పగా మిగిలిపోయింది. తాజాగా నిఖిల్ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'లో దర్శనమిచ్చింది. బాగా ఆలస్యమైన ప్రాజెక్టు అయినప్పటికి ఎంతో కొంత మ్యాటర్ ఉంటే రుక్మిణికి ఉపయోగపడుతుందని అభిమానులు భావించారు. తీరా చూస్తే ఇది కూడా నిరాశపరిచే రివ్యూలు, టాక్ తో మరో డిజాస్టర్ ఖాతాలో వేసింది. నిఖిల్ హీరో అయినప్పటికీ అసలే మాత్రం బజ్ లేకుండా బలహీనమైన వసూళ్లతో సోసో ఓపెనింగ్ తెచ్చుకుంది. తర్వాత రుక్మిణి వసంత్ చేయ-ఎబోయే సినిమా ఏదో కానీ జూనియర్ ఎన్టీఆర్ - దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందే ప్యాన్ ఇండియా మూవీలో ఎంపికయ్యిందనే వార్త కొద్దిరోజులుగా చక్కర్లు కొడుతోంది. నిజమా కాదాని మీడియా నేరుగా అడిగితే అటు కాదని చెప్పక ఔననీ చెప్పక మధ్యలో ఊరిస్తోంది.



## భాస్కర్ 100 కోట్ల లక్కు తీరుతుందా?



టాలీవుడ్లో మొదటిసారి ఒక కంప్లీట్ మనీ క్రైమ్ ఆధారంగా రూపొందిన లక్కీ భాస్కర్ ఇంకా వంద కోట్ల మైలురాయి అందుకోలేదు. రెండో వారంలో అడుగుపెట్టేనాటికి 74 కోట్లు దాటేసి స్టడీగా ఉంది. నిజానికి దీనికొచ్చిన టాక్, రివ్యూలకు ఈ లాంఛనం ఎప్పుడో మూడు నాలుగు రోజులకే జరిగిపోవాలి. కానీ రెండు స్పీడ్ బ్రేకర్లు అడ్డుగా నిలబడ్డాయి. వాటిలో మొదటిది అమరన్. ఆ ఏముంది అడవి శేష్ మేజర్ లాంటి బయోపిక్కే కదా, అంత గొప్పగా ఆడుతుందాని అనుమానం వ్యక్తం చేసిన అమరన్ అంచనాలని మించి దూసుకుపోవడం ఎవరూ ఊహించలేదు. తమిళ నేటివిటీని ఎమోషన్ డామినేట్ చేయడం వల్ల ఫలితం దక్కింది. నిర్మాతలు సైతం షాక్ నుంచి కోలుకుని వారం తర్వాత తెలుగులో సక్సెస్ మీట్ పెట్టారు. తర్వాత కిరణ్ అబ్బవరం క పెద్దగా అంచనాలు లేకుండానే అద్భుతాలు చేసింది. ఒకవేళ ఇది ఫ్లాప్ అయ్యుంటే ఇప్పటిదాకా దీని ఖాతాలో పడిన 35 కోట్లకు పైగా గ్రాస్ ఖచ్చితంగా లక్కీ భాస్కర్ కు జమయ్యేది. కానీ ఇది మేజిక్ చేసింది. పలు చోట్ల మాస్ ఆడియన్స్ దుల్కర్ సల్మాన్ కన్నా కిరణ్ అబ్బవరంకే ఓటు వేయడంతో పోటాపోటీగా వసూళ్లు వచ్చాయి. అమరన్ యావరేజ్ అయినా సితార సంస్థ పంట పండేది. మూడిరటికి పాజిటివ్ టాక్ రావడంతో మైలురాయి త్వరగా చేరుకోలేదు. కొంచెం టైం పట్టేలా ఉంది. ఎవరినీ తక్కువంచనా వేయలేమనే దానికి దీపావళి సినిమాల కన్నా వేరే ఉదాహరణ అక్కర్లేదు. ఒక్క బఘీరా మాత్రం ట్రేడ్ ని నిరాశ పరిచింది తప్పించి హిందీ సినిమాలు సింగం అగైన్, భూల్ భూలయ్యా 3లు సైతం మల్టీప్లెక్సుల పుణ్యమాని డీసెంట్ కలెక్షన్లు రాబట్టుకున్నాయి. లక్కీ భాస్కర్ ముందున్న టార్గెట్ వంద కోట్లకు ఇంకెన్ని రోజులు పడుతుందనేది చూడాలి.



హనీ బన్నీ' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చి అందరినీ మరోసారి ఆకట్టుకున్నారు నటి సమంత. సినిమాల్లో మహిళల పాత్రల గురించి తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. వారికి తక్కువ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు గుర్తింపువచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. "ప్రేక్షకులు అన్ని విషయాలను గమనిస్తారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుంది. నేను ఒక విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు దానికి సంబంధించిన పూర్తి బాధ్యత నాపై ఉంటుంది. అందుకే పాత్రలను ఎంచుకునే సమయంలో ఎన్నో విషయాల గురించి ఆలోచించి ఎంపిక చేసుకుంటా. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని భావిస్తున్నా.

## అలాంటి పాత్రలకు దూరంగా ఉంటాను

సినిమాల్లో కూడా రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు దూరంగా ఉంటాను. అలాగే నేను చేసే ప్రకటనల విషయంలోనూ ఆలోచిస్తాను. 'సిటడెల్: హనీ బన్నీ'లో నటించడం నాకు సవాలుగా అనిపించింది. హీరోకు సమానమైన పాత్ర. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేశా. కానీ, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తాయి. ఇలాంటి వాటికోసం నటీమణులు చాలామంది ఎదురుచూస్తున్నారు. నాకు ఎన్నో అవకాశాలు వచ్చినా.. కొన్నింటినే ఎంచుకున్నాను. నాకు వచ్చిన ఆఫర్లకు, నేను చేసిన సినిమాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది" అని సమంత చెప్పారు. సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ 'సిటడెల్'కు ఇది ఇండియన్ వెర్షన్. ఇందులో సమంత నటనపై సినీ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు.



## వాసుదేవ ధైర్యం ఏంటో అసలు

కంగువతో వరుణ్ తేజ్ మట్కా క్లాష్ అవుతుంటేనే అవసరమా అంటూ మెగా ఫ్యాన్స్ లోనే సవాలక్ష సందేహాలున్నాయి. కానీ టీమ్ చాలా నమ్మకంగా మెగా ప్రిన్స్ బ్లాక్ బస్టర్ కొట్టడం ఖాయమని చెబుతోంది. సరే ఇదంటే అంతో ఇంతో ఇమేజ్, మార్కెట్ ఉన్న హీరో కాబట్టి ఏమో అనుకోవచ్చు. కానీ అశోక్ గల్లా ఇంకా ప్రేక్షకుల్లో సరిగా రిజిస్టర్ కాలేదు. డెబ్యూ మూవీ హీరో సోసోగా ఆడిరది. చాలా మంది మర్చిపోయారు. ఇప్పుడు రెండో సినిమా దేవకీనందన వాసుదేవ. నవంబర్ 14 కంగువ, మట్కాతో పాటుగా థియేటర్లలో అడుగు పెడుతోంది. ప్రమోషన్లు కూడా క్రమంగా పెంచుకుంటూ పోతున్నారు. కథ ఇచ్చింది ప్రశాంత్ వర్మ. సో స్టోరీ పరంగా అనుమానం అక్కర్లేదు. దర్శకత్వం వహించింది అర్జున్ జంధ్యాల. ఈయన బోయపాటి శీను శిష్యుడు. ఇంతకు ముందు కార్తికేయతో గుణ 369 చేశాడు. కాన్సెప్ట్ బాగానే ఉన్నా నా పేరు శివ తరహా ట్రీట్ మెంట్ వల్ల రొటీన్ అనిపించి జనం నో అనేశారు. ఇప్పుడు దేవకీనందన వాసుదేవతో మరోసారి తన టాలెంట్ చూపించుకునే పనిలో ఉన్నాడు. ఫాంటసీ ఎలిమెంట్ తో పాటు కుటుంబం మొత్తం చూసే అంశాలు, మాస్ మెచ్చుకునే విషయాలు బోలెడు ఉంటాయని నటీనటులు ఊరిస్తున్నారు కానీ అసలు వాసుదేవ ధైర్యం కంటెంటా లేక మరొకటా అంతుచిక్కడం లేదు. కొద్దిరోజుల క్రితం మహేష్ బాబు కొన్ని సెకండ్ల పాటు చిన్న క్యామియో చేశాడనే ప్రచారం జరిగింది దీని గురించే. ఇది నిజం కాదని అశోక్ తర్వాత క్లారిటీ ఇచ్చాడు. ఇది బజ్ కోసమే చేశారనే కామెంట్లున్నాయి కానీ ఒకరకంగా ఈ పబ్లిసిటీ బాగానే పని చేసి ఈ సినిమా ఒకటుందని తెలిసేలా చేసింది.

## ఈ ప్రయాణంలో ఆస్కార్ ఓ భాగం

'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' ఆస్కార్‌కు ఎంపిక కాకపోవడంపై దర్శకురాలు పాయల్ కపాడియా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సినీ ప్రయాణంలో ఆస్కార్ ఓ భాగమేనన్నారు. ఇక భారత్ నుంచి 'లాపతా లేడీస్' ఆస్కార్‌కి ఎంపిక కావడంపై ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' విషయంలో నేను నిరాశ చెందడం లేదు. ఈ చిత్రం నేను ఊహించిన దానికంటే మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. దీన్ని తెరకెక్కించడానికి నాకు చాలా సమయం పట్టింది. చిత్రీకరణ సమయంలో ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నా. అందుకే దీన్ని తెరకెక్కించడానికి ఐదు సంవత్సరాలు పట్టింది. ఇది నాకు డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ చిత్రం కేన్స్‌లో బహుమతి గెలుచుకోవడమే నాకు బోనస్‌తో సమానం. ఇంతకు మించి ఏమీ ఆలోచించడం లేదు. భారత్ నుంచి ఏదో ఒక చిత్రం ఎంపిక కావడం ముఖ్యం. ఆస్కార్‌కు 'లాపతా లేడీస్' సరైన ఎంపిక. నేను ఆ చిత్రానికి అభిమానిని. దానికి ఆస్కార్ రావాలని కోరుకుంటున్నా. ఆస్కార్ ప్రయాణంలో మార్కెటింగ్ కూడా చాలా ముఖ్యం. నేను ఈ విషయంలో కూడా సిద్ధంగా లేను' అని ఆమె చెప్పారు.

